జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 7 సంచిక 238 | హైదరాబాద్, నవంబరు 08 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00


# అభ్యర్థి గుణగణాలను చూసి ఓటు వేయాలి

- మీ ఓటు తలరాతను మారుస్తుంది మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది
- టిఆర్ఎస్ పుట్టింది రాష్ట్రాన్ని సాధించుకోవడానికి,
- మరోసారి బాధ్యత ఇస్తే తెలంగాణను చక్కదిద్దుకోవడానికి
- ప్రధాని మోడి కి పిచ్చి పట్టింది, అన్ని ప్రైవేటు చేస్తా అంటుండు
- సింగరేణిలో 49శాతం వాటాను కేంద్రానికి కట్టబెట్టింది కాంగ్రెస్సే
- మందమర్రిలో నిర్వహించిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

( 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజాస్వా మ్య ప్రక్రియలో రావాల్సి నటువంటి పరిణతి ఇంకా రాలేదు. పరిణతి పెరిగిన కాడ విచక్షణ తో ఓటు వేస్తున్నారు. మనం వేసే ఓటే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ప్రజాస్వా మ్య ప్రక్రియలో ఇంకా పరిణతి రావాలి. ప్రజా స్వామ్యంలో ఓటే వజ్రా యుధం. ఎన్నికల వేళ ప్రజలు విచక్షణతో ఓటు వేయాలి. ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ )



**కామెర వెంకటస్వామి**

మంచిర్యాల బ్యూరో, : రాజకీయ పరిణతి పెరిగిన కాడ విచక్షణ తో ఓటు వేస్తున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల దగ్గర ఉండే ఎకైక వజ్రాయుధం మీ ఓటు . ఆ ఓటును ఆషామాషీగా, అలవోకగా వేయొద్దు. ఎక్కడో డబ్బులు ఇచ్చాడని వేయొద్దు, బామ్మర్ది చెప్పిండని ఓటు వేయద్దు, విచక్షణతో ఆలోచన చేయాలి. 10 మందితో చర్చించాలి. నిజం ఏదో అబద్ధం ఏదో తెలుసుకోవాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని మందమర్రిలో నిర్వహించిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా రైతుల గురించి ఆలోచించిందా? ఉత్తమ్ కుమార్‌రెడ్డి.. రైతు బంధు పథకం వృథా అంటున్నారు. పీసీసీ అధ్యక్షుడేమో వ్యవసాయానికి 3గంటల విద్యుత్ చాలంటున్నారు. ధరణి పోర్టల్ ద్వారా రైతు భూమిపై రైతుకే అధికారం ఇచ్చాం. కాంగ్రెస్ నేతలు.. ధరణి పోర్టల్‌ను తీసి బంగాళాఖాతంలో వేస్తామం టున్నారు. ధరణి కావాలో? వద్దో? రైతులే నిర్ణయించుకోవాలని అన్నారు. (మిగతా 2లో..)

## కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎంల..

# డిఎన్ఎ ఒక్కటే: మోడీ



హైదరాబాద్: కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎంల డిఎన్ఎ ఒక్కటేనని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బిజెపి బిసి ఆత్మగౌరవ సభలో మోడీ పాల్గొని నా కుటుంబ సభ్యులారా అంటూ తెలుగులో ప్రసంగించారు. "బిజెపి..దళితులకు, ఆదివాసులకు ప్రధాన్యతనిస్తుంది. పేదలకు ఫ్రీ గా రేషన్ ఇస్తున్నాం. జనం సంపదను లూటీ చేసిన వారి సంగతి తేలుస్తాం. మూడు పార్టీలు కుటుంబ పాలన కోరుకుంటున్నాయి. కెసిఆర్ సర్కార్ ను ఓడించాలా.. వద్దా?. బిఆర్ఎస్.. బిసిని ఎందుకు సిఎం చేయదు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లు ఓబిసిల గురించి ఆలోచించవు. అహంకార సిఎంకు ఓబిసిలు ఓటుతో బుద్ధి చెప్పాలి. కెసిఆర్ సర్కార్ చేతగాని తన వల్ల వ్యవస్థను నాశనం చేసింది. బిఆర్ఎస్ తెలంగాణను లూటీ చేసింది. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎంల డిఎన్ఎ ఒక్కటే. కాంగ్రెస్ కు బిఆర్ఎస్ సి-టీమ్. కాంగ్రెస్, బిఆర్ఎస్ లు.. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు విరోధి. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో అమరులయ్యారు. తెలంగాణ వచ్చాక బిసిలను మోసం చేశారు. బిసిల ఆకాంక్షలను పట్టించుకునేది బిజెపి మాత్రమే. బిసిలకు ఎక్కువ టికెట్లు ఇచ్చింది బిజెపి. అబ్దుల్ కలామ్ ను వాజ్ పేయూ రాష్ట్రపతిని చేశారు. పిఎ సంగ్మా, బాలయోగిని స్పీకర్ చేసింది బిజెపినే. రామ్ నాథ్ కోవింద్ ను రాష్ట్రపతిని చేసింది బిజెపినే. గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేసింది బిజెపినే అని చెప్పారు.

# తనలాంటి కోట్లాదిమంది కన్న కలలకు ప్రతిరూపమే మోడీ: పవన్ కల్యాణ్



హైదరాబాద్ : తనలాంటి కోట్లాదిమంది కన్న కలలకు ప్రతిరూపమే మోడీ అన్నారు. అంతర్జాతీయస్థాయిలో భారత్‌ను ప్రధాని అగ్రగామిగా నిలిపారన్నారు. ప్రతి భారతీయుడి గుండెల్లో ధైర్యం నింపిన వ్యక్తి అన్నారు. అలాంటి ప్రధానికి తాము అండగా ఉంటామన్నారు. . ఎల్బీ స్టేడియంలో బీజేపీ నిర్వహించిన ఆత్మగౌరవ సభలో ప్రధానితో పాటు జనసేనాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలను ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడానికి ధైర్యం ఉండాలని, ఆ ధైర్యం బీజేపీ చేసిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు సామాజిక తెలంగాణ బీసీ తెలంగాణకు తాను పూర్తిగా మద్దతిస్తున్నానన్నారు. తెలంగాణ సాధించినా నీళ్లు, నిధులు, నియామకాలు అందరికీ అందాయా? అన్నది పెద్ద ప్రశ్న అన్నారు. సకల జనులు ఉద్యమిస్తేనే తెలంగాణ వచ్చిందన్నారు. జల్ జంగల్ జమీన్ అంటూ కొమురం బీమ్ పోరాడారన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగడం లేదన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుంటే ఆర్టికల్ 370 రద్దు చేసి ఉండేవారు కాదని, మహిళా బిల్లు తెచ్చేవారు కాదన్నారు. ఎన్నికలనే దృష్టిలో పెట్టుకొని ఉంటే ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకునేవారు కాదన్నారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో ఉగ్రవాద దాడులు తగ్గాయన్నారు. దేశ ప్రయోజనాలే మోడీని నిర్దేశిస్తాయని ఎన్నికల ప్రయోజనాలు కాదన్నారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారన్నారు. ఔర్ ఏక్ బార్ మోడీ అంటూ నినదించారు.

## బీసీ గర్జన బీజేపీలో భరోసా నింపేనా.?

# డబుల్ ఇంజిన్ సర్కార్ నెరవేరేనా?




హైదరాబాద్ : అహంకారం ఎవరినైనా సర్వనాశనం చేస్తుందని , బీఆర్ఎస్ నేతలకు కూడా ఇది వర్తిస్తుందన్నారు మోదీ. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనే ఈ అహంకారానికి ఓటుతో ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. లిక్కర్ స్కాంలో అవినీతికి పాల్పడ్డ వాళ్లను విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. బీఆర్ఎస్‌కు బీజేపీ బీటీమ్ అన్న కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టారు మోదీ. తాము కాదు బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ సీ టీమ్‌గా మారిందని కౌంటర్ ఇచ్చారు. ఎల్బీ స్టేడియం లోనే తాను దేశ ప్రధాని అవుతారని ప్రజలు అప్పట్లో ప్రకటించారని, తెలంగాణకు తొలి బీసీ సీఎంను కూడా బీజేపీ నుంచి ఇదే స్టేడియం నుంచి అందిస్తామని సంచలన ప్రకటన చేశారు మోదీ. తెలంగాణలో మార్పు స్పష్టంగా కనబడుతోందని , బీఆర్ఎస్ ఓటమి ఖాయమన్నారు మోదీ. బీజేపీ తప్పకుండా అధికారం లోకి వస్తుందన్నారు.

# దామోదర వర్సెస్ జగ్గారెడ్డి ..

## ఇద్దరు నేతల మధ్య చిచ్చు పెట్టిన టికెట్ పంచాయితీ..



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీలో టికెట్ల పంచాయతీ మెదక్ జిల్లాలో ఇదరి నేతల మధ్య చిచ్చు పెట్టింది. పటాన్‌చెరువు టికెట్‌ను కాటా శ్రీనివాస్‌కు, అలాగే నర్సాపూర్ టికెట్‌కు గాలి అనిల్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దామోదర రాజనర్సింహ సూచించారు. అయితే ఆయన సూచనలకు విరుద్ధంగా నర్సాపూర్ టికెట్‌ను ఆవుల రాజిరెడ్డికి, పటాన్‌చెరు టికెట్‌ను చివరి నిమిషంలో కాంగ్రెస్‌లో చేరిన నీలం మధు ముదిరాజ్‌కు కేటాయించారు. (మిగతా 2లో..)

# కర్ణాటక ప్రొడ్యూసర్.. ఢిల్లీ డైరెక్టర్..

## కాంగ్రెస్‌పై కేటీఆర్ సెటైర్లు




హైదరాబాద్: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వచ్చి ఇక్కడ ఉన్న కాంగ్రెస్ వాళ్ల ఇజ్జత్ తీసి పోయిండు. ఒక్క కేసీఆర్‌ను కొట్టడానికి చాలా మంది వస్తున్నారని కేటీఆర్ చెప్పారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ ఎందుకు మూడు గంటల కరెంట్ చాలు అంటూ రైతులను అవమానపర్చాడు ఇక్కడి టీపీపీసీ నాయకుడు. పక్క రాష్ట్రం నుంచి ఒక ఉప ముఖ్యమంత్రి వచ్చి.. మేము కర్ణాటకలో ఇచ్చినట్లు 5 గంటల కరెంట్ ఇస్తామని వ్యాఖ్యానించాడు. అసలు తెలంగాణలో రైతులకు ఎన్ని గంటల కరెంట్ ఇస్తున్నామో కాంగ్రెస్ నాయకులకు తెలుసా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. (మిగతా 2లో..)

## కామారెడ్డిలో

# కేసీఆర్ వెర్సస్ రేవంత్..

### 10న నామినేషన్.. హాజరుకానున్న కర్ణాటక సీఎం.!



కామారెడ్డి జిల్లా, నవంబర్ 7: టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కొడంగల్ నియోజకవర్గంతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తోన్న కామారెడ్డి నుంచి కూడా బరిలోకి దింపింది కాంగ్రెస్ అధిష్టానం. ఇటీవల విడుదలైన అభ్యర్థుల నాలుగో జాబితాతో ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడింది. ఈ నెల 6వ తేదీన కొడంగల్‌లో నామినేషన్ వేసిన రేవంత్ రెడ్డి.. నవంబర్ 10న కామారెడ్డిలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం కామారెడ్డిలో ర్యాలీతో పాటు భారీ బహిరంగ సభను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ఈ సభకు కర్ణాటక సీఎం సిద్దరామయ్య హాజరు కానున్నారు. కర్ణాటకలో అమలవుతున్న పథకాలు, అక్కడి కరెంట్ అంశానికి సంబంధించి ఇప్పటికే బీఆర్ఎస్ సర్కార్ విస్తృతంగా నెగటివ్ ప్రచారాన్ని చేస్తోన్న ఈ సమయంలో ఏకంగా పక్క రాష్ట్ర సీఎంయే ఇక్కడ ప్రచారానికి రానుండటంతో ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా.. కర్ణాటక ముఖ్యమంత్రి కామారెడ్డి పర్యటనపై కల్వకుంట్ల కవిత స్పందించారు. (మిగతా 2లో..)


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 9.25% | 9.75 % |

Money Multiplier Scheme

Your valuable money is Double in 7 Years

Minimum 10,000/- and above

SPS

సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com

## దామోదర వర్సెస్ జగ్గారెడ్డి ..

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే మూడో జాబితా వచ్చిన వెంటనే పటాన్‌చెరుకు చెందిన కాటా శ్రీనివాస్ గౌడ్ అనుచరులు పెద్ద ఎత్తున పటాన్‌చెరులో ఆందోళన కార్యక్రమాలు చేశారు. మంగళవారం శ్రీనివాస్ గౌడ్ సతీమణి మాట్లాడుతూ.. జగ్గారెడ్డి డబ్బులకు అమ్ముడు పోయారంటూ ఆరోపించారు. ఈ ఆరోపణలపై జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. పఠాన్ చెరువు టికెట్ నీలం మధుకు ఇవ్వడం పట్ల దామోదర్ రాజా నర్సింహా తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. శ్రీనివాస్ గౌడ్ అతని భార్యతో తనను బద్నామ్ చేపిస్తున్నాడని, ఇది మంచి పద్ధతి కాదని, దమ్మంటే రాజకీయంగా తేల్చుకోవాలని, వ్యక్తిగతంగా తన ఇమేజ్‌ను దామోదర్ రాజానర్సింహా డ్యామేజ్ చేస్తున్నారని మండిపడ్డారు. అయితే ఈ విషయం ఇక్కడితో సమసిపోతుందా.. లేక చినికి చినికి గాని వానగా మారి జిల్లాలో ఉన్న ఇద్దరు నాయకులు ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటారా అనేది ఆసక్తికరంగా మారింది. మరి ఈ రాజకీయ ముఖచిత్రం ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

## అభ్యర్థి గుణగణాలను చూసి ఓటు వేయాలి

(మొదటి పేజీ తరువాయి)

**సింగరేణిలో 49శాతం వాటాను కేంద్రానికి కట్టబెట్టింది కాంగ్రెస్సే..**

సింగరేణిని ప్రైవేటీకరించాలని కేంద్రం యత్నిస్తోందని భారాస అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు.“కేంద్రం వద్ద అప్పులు తెచ్చి.. సింగరేణిలో 49శాతం వాటాను కేంద్రానికి కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. ఉన్న తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కూడా ఆ పార్టీయే అని అన్నారు. తెలంగాణ రాక ముందు వరకు భయంకర పరిస్థితులు ఉండేవి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణిని లాభాల బాటలోకి తెచ్చాం. ప్రస్తుతం సింగరేణిలో రూ. 2,184 కోట్ల లాభాలు వచ్చాయి. దసరా, దీపావళి బోనస్ రూ.వెయ్యి కోట్లు పంచుతున్నాం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణి కార్మికులకు లాభాలలో వాటా 18శాతం మాత్రమే ఇచ్చారు.. కానీ, భారాస ప్రభుత్వం 32 శాతం ఇస్తోంది అని సియం పేర్కొన్నారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్ద పెల్లి ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య , నడిపెల్లి దివాకర్ రావు , చెన్నూర్ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాల్క సుమన్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి , మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి, ఎమ్మెల్సీ దండ విట్టల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక ప్రొడ్యూసర్.. ఢిల్లీ డైరెక్టర్..

(మొదటి పేజీ తరువాయి)

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వచ్చి ఇక్కడ ఉన్న కాంగ్రెస్ వాళ్ల ఇజ్జత్ తీసి పోయిండు. ఒక్క కేసీఆర్‌ను కొట్టడానికి చాలా మంది వస్తున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకు ప్రధాని మోడీ వచ్చారు. తెలంగాణకు ఎంతో మంది దిగుతున్నారు. ఒకటే చెప్తున్నా.. కాంగ్రెస్ పార్టీకి ప్రొడ్యూసర్ కర్ణాటకలో ఉంటే.. డైరెక్టర్ ఢిల్లీలో ఉన్నాడని కేటీఆర్ వ్యాఖ్యానించారు. సింహం ఎప్పుడూ సింగిల్‌గానే వస్తది.. గుంపులు గుంపులుగా ఎవరు వస్తారో మీరే చెప్పాలని కేటీఆర్ అన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్‌లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ఉండగా మరొకరు అవసరం లేదు. మన కథ బ్లాక్ బస్టర్.. కానీ వాళ్ల సిన్మా డిజాస్టర్. కర్ణాటక నుంచి వచ్చినా, గుజరాత్ నుంచి వచ్చినా వాళ్లు గెలిచేది లేదని కేటీఆర్ తనదైన శైలిలో వివరించారు. మనకు ఇవ్వాళ ఎంతో మంది మద్దతు ఇస్తున్నారు. ఎంతో మంది మన పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే పార్టీలో ఉన్న వారిలో కొంత మందికి అసంతృప్తి ఉంటుంది. కొంత మంది అలుగుతరు, గుణుగుతరు. అలిగినా, గులిగినా వాళ్లందరూ మన పార్టీ కోసం పని చేయాలి. రాబోయేది మరో సారి మన బీఆర్ఎస్ ప్రభుత్వమే. అందరికీ న్యాయం చేస్తామని మంత్రి కేటీఆర్ చెప్పారు. కింద ప్రజలు కూడా బాగున్నారు. కానీ మధ్యలో తెల్లంగీలు వేసుకున్న వాళ్లతోనే పంచాయితీ ఉందని ఇటీవల ఒక సార్ చెప్పాడని కేటీఆర్ అన్నారు. నా ఫోన్ ఎత్తలేదు, పిలిస్తే రాలేదు అని చాలా మంది అలుగుతున్నారు. ఆడనో ఈడనో కొంత అసంతృప్తి ఉంటది. వాళ్లందరూ మనోళ్లే.. వాళ్లు అసంతృప్తితో ఉన్నారని వదిలేయొద్దు. మనోళ్లే కాబట్టి అందరినీ దగ్గరకు తీసుకోవాలని కేటీఆర్ చెప్పారు. కేసీఆర్ ఒక్కరే ఇవ్వాళ మన తెలంగాణ గొంతుకగా నిలబడ్డారు. ఆయనకు ఎంతో మంది ఉస్మానియా విద్యార్థులు సపోర్ట్ చేస్తే, తెలంగాణ విద్యార్థులు బలిదానాలు చేసుకుంటే తెలంగాణ వచ్చింది. అందుకే ఆయనకు మనం అండగా నిలబడదామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## కామారెడ్డిలో కేసీఆర్ వెర్సస్ రేవంత్..

(మొదటి పేజీ తరువాయి)

‘సిద్ధరామయ్య బీసీ నాయకుడు కావడంతో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీలను ఆకట్టుకునే ప్రయత్నం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది’ అని అన్నారు. అటు రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ‘అధికారంలోకి వస్తే ఆర్డీఎస్ సమస్య పరిష్కరిస్తాం. బీఆర్ఎస్ 24 గంటల కరెంటు ఇస్తే.. నామినేషన్లు వేయకుండా వెనక్కి పోతాం. మూడు గంటల కరెంటు చాలని.. నేను ఎక్కడ మాట్లాడానో నిరూపించాలి. లేదంటే బీఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలి. ఉచిత విద్యుత్ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే’ అంటూ ఫైర్ అయ్యారు. కాగా, ఇప్పటికే గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఈటెల రాజేందర్ బరిలో ఉండటం ఆసక్తికర పరిణామానికి తెరలేపగా.. కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీ చేయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఈ రెండు నియోజకవర్గాలపై మరింత ఆసక్తిని పెంచింది.

# ఆసక్తికరంగా జగిత్యాల రాజకీయం




వరంగల్, నవంబర్ 7, :ప్రజాపాలన ప్రతినిధి: జగిత్యాల జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. మూడు నియోజకవర్గాల్లో ఈసారి రెండు చోట్ల ట్రయాంగిల్ ఫైట్ ఉంటే.. మరోచోట ఇద్దరు నాయకుల మధ్య హోరాహోరీ తప్పదు అన్నట్లుగా పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలో ఒక్క బీజేపీ మినహా మిగిలిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను పెద్దగా మార్చలేదు. ఒక్క కోరుట్ల బీఆర్ఎస్ టికెట్ మాత్రం ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ సంజయ్‌కు కేటాయించారు. ఈ నేపథ్యంలో గత ఎన్నికల్లో పోరాడి ఓడిన కాంగ్రెస్ నాయకులు ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని పట్టుదలతో ఉన్నారు. అయితే బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఈసారి కూడా ప్రజలు తమకే పట్టం కడతారని ధీమాతో ఉన్నారు. ఇదిలా ఉండగా బీసీ వాదం అందుకున్న బీజేపీ అధిష్టానం కోరుట్ల, జగిత్యాలలో బీసీ అభ్యర్థులను బరిలో ఉంచింది. పై చేయి సాధించేందుకు శత విధాలా ప్రయత్నిస్తోంది. మూడు పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ఆయా నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. లీడర్లు చేస్తున్న ప్రయత్నంలో ఓటర్లు ఏ పార్టీ వైపు నిలబడతారు అన్నది అంచనాలకు అందకుండా ఉంది. దానికి తోడు ఎప్పటికప్పుడు పొలిటికల్ ఈక్వేషన్స్ మారుతూ ఉండడం లీడర్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. జగిత్యాల నియోజకవర్గంతో పాటు కోరుట్లలో ఈసారి త్రిముఖ పోటీ తప్పేలా లేదు. గతంలో జగిత్యాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్యనే ప్రధానంగా పోటీ ఉండేది. అయితే ఈసారి బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉండడంతో పోటీ రసవత్తరంగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా గతంలో కోరుట్లలో సైతం బీఆర్ఎస్ అభ్యర్థి విద్యాసాగర్ రావు, కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు మధ్యనే పోటీ ఉంది. ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీజేపీ నుంచి ఎంపీ అరవింద్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మరోసారి జువ్వాడి అదృష్టం పరీక్షించుకుం టున్నారు. ఈ నేపథ్యంలో కోరుట్లలో కూడా పొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగింది. రెండు నియోజకవర్గాల్లో మూడు పార్టీల నుంచి అభ్యర్థులు బలంగా ఉండడంతో గెలుపు ఎవరిని వరిస్తుందో అన్నది అంచనాలకు అందకుండా ఉంది. ఎస్సీ రిజర్వుడ్‌గా ఉన్న ధర్మపురిలో పోయిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మధ్య నువ్వా నేనా అన్నట్లుగా నెక్ టు నెక్ ఫైట్ జరిగింది. ఉత్కంఠగా సాగిన లెక్కింపులో కొప్పులను స్వల్ప తేడాతో విజయం వరించింది. అయితే ఈసారి కూడా ధర్మపురి నియోజకవర్గం మరో ఆసక్తికర పోరుకు వేదిక కానుంది. సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి ఖచ్చితంగా తనని గట్టెక్కిస్తాయని మంత్రి కొప్పుల భావిస్తుండగా ఎలా అయినా విజయం సాధించాలని దానికి తోడు సింపతీ కూడా వర్క్ ఔట్ అవుతుందని అడ్లూరి అంతే ధీమాతో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో బీజేపీ పెద్దగా ప్రభావం చూపకపోవడంతో రెండు పార్టీల మధ్యనే పోటీ ఉండే అవకాశం ఉందిఅభివృద్ధి, సంక్షేమ పథకాలు మళ్లీ తమకే పట్టం కడతాయని బీఆర్ఎస్ అభ్యర్థులతో పాటు ఆ పార్టీ హైకమాండ్ బలంగా నమ్ముతోంది. ఆరు గ్యారెంటీలతో ప్రచారంలో స్పీడ్ పెంచిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ అనుకూల పవనాలు ఉండడంతో గెలుపు తమదే అన్న ధీమాతో ఉన్నారు. ఇక బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి కోరుట్ల, జగిత్యాల బరిలో ఆ పార్టీలు ఓసీ సామాజికవర్గ నాయకులను బరిలో ఉంచింది. అయితే బీజేపీ మాత్రం ఈ రెండు స్థానాల్లో బీసీ లీడర్లను పోటీలో ఉంచింది. రెండు నియోజకవర్గాల్లో అత్యధికంగా ఉన్న పద్మశాలి, మున్నూరుకాపు, ఇతర బీసీ కులాలను ప్రసన్నం చేసుకునేందుకే ఈ స్ట్రాటజీతో ముందుకు వెళ్తున్నట్లుగా తెలుస్తోంది.

## బెట్టింగ్ యాప్ పై ఉత్తర్వులు

హైదరాబాద్, నవంబర్ 7, ప్రజాపాలన ప్రతినిధి::కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహాదేవ్ బెట్టింగ్ యాప్ సహా మరో 21 రకాల సాఫ్ట్‌వేర్‌లు, వెబ్‌సైట్లను నిషేధించింది. కేంద్ర ఎలక్ట్రానిక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ 22 చట్టవిరుద్ధమైన బెట్టింగ్ యాప్‌లు, వెబ్‌సైట్‌లను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వాటిలో మహదేవ్, రెడ్డీ అన్న ప్రెస్టోప్రో యాప్ లు ఉన్నాయి. చట్టవిరుద్ధమైన సిండికేట్ బెట్టింగ్ యాప్‌లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును అనుసరించి కేంద్రం చర్యలు చేపట్టింది. ఛత్తీస్‌గఢ్‌లో మహదేవ్ యాప్ కు సంబంధించిన పలు చోట్ల సోదాలు నిర్వహించింది ఈడీ. ఆ యాప్ ద్వారా నిర్వాహకులు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడినట్లు తెల్చింది. అక్రమ లావాదేవీలు, మనీ లాండరింగ్‌తో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి సంబంధం ఉందంటూ ఈడీ ఆరోపించడం కలకలం రేపుతోంది. ఛత్తీసఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్, తనను యూఏఈ వెళ్లాలని ఆదేశించారంటూ యాప్ కేసులో నిందితుడు శుభం సోనీ ఓ వీడియో విడుదల చేశారు. చట్టవిరుద్ధమైన యాప్‌పై చర్యలు తీసుకునే అధికారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, అయితే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ విమర్శించారు. ఐటీ యాక్ట్ సెక్షన్ 69ఎ ప్రకారం వెబ్‌సైట్‌ను నిషేధించాలని ప్రతిపాదించే అధికారం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి ఉన్నా పట్టించుకోలేదన్నారు. మహాదేవ్ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారం హిందీ చిత్ర పరిశ్రమలో ప్రకంపనలు రేపుతోంది. బాలీవుడ్ నటులు ఆన్‌లైన్‌లో యాప్‌ను ప్రచారం చేసి, అందుకు బదులుగా ప్రమోటర్ల నుంచి డబ్బు అందుకున్నారన్నది ఈడీ అభియోగాలు మోపింది. ఈ కేసులో 14 నుంచి 15 మంది సెలబ్రిటీలు, నటుల పాత్ర ఉన్నట్లు ఈడీ అనుమానిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో రణ్‌బీర్ కపూర్ , హాస్యనటుడు కపిల్ శర్మ, నటీమణులు హ్యూమా ఖురేషి, శ్రద్ధాకపూర్ , హీనా ఖాన్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది. రణ్‌బీర్ కపూర్ శుక్రవారం రాయ్‌పుర్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయంలో హాజరు కావాల్సి ఉండగా, ఆయన రెండు వారాల సమయం కోరారు. మహాదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు సౌరభ్ చంద్రకర్, రవి ఉప్పల్ భారత్‌లో 4వేల మంది ఆపరేటర్లను నియమించుకున్నారు. ఒక్కో ఆపరేటర్‌కు సుమారు 200 మంది కస్టమర్లున్నారు. దీని ప్రకారం రోజుకు రూ.200 కోట్లు చేతులు మారుతోంది. 70–30 నిష్పత్తి ప్రకారం లాభాల్లో వాటా ఇస్తామని వివిధ దేశాల్లో బీటర్లను నియమించుకున్నారు. ఈ యాప్ కార్యకలాపాలు యూఏఈ ప్రధాన కేంద్రంగా సాగుతున్నట్లు ఈడీ విచారణలో తేలింది. సౌరభ్ చంద్రకర్, రవి ఉప్పల్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. మహాదేవ్ బెట్టింగ్ యాప్ ముసుగులో హవాలా మార్గంలో సొమ్ము తరలిస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. రూ.417 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ శుక్రవారం సీజ్ చేసింది. ఈ కేసులో బాలీవుడ్‌కు చెందిన పలువురి పేర్లు తాజాగా వెలుగుచూడడం కలకలం రేపుతోంది. మహాదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లలో ఒకరైన సౌరభ్ చంద్రకర్ వివాహం, ఈ ఏడాది ఫిబ్రవరిలో యూఏఈలో జరిగింది. రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది. బాలీవుడ్ సెలబ్రిటీలను ఆహ్వానించినట్లు ఈడీ గుర్తించింది. పెళ్లి కోసం ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీకి రూ.112 కోట్లు హావాలా మార్గంలో నిర్వాహకులు చెల్లించినట్లు ఈడీ గుర్తించింది. ఒక్క హోటల్ గదుల కోసమే రూ.42 కోట్లు వెచ్చించినట్లు తెలిసింది. మరో నిర్వాహకుడు రవి ఉప్పల్ నిర్వహించిన మరో పార్టీకీ బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరైనట్లు తెలిసింది. ఈ క్రమంలో హవాలా మార్గంలో వచ్చిన సొమ్మున బాలీవుడ్ సెలబ్రిటీలకు ఈవెంట్ మేజ్‌మెంట్ సంస్థలు చెల్లింపులు చేసినట్లు తెలిసింది. దీంతో బాలీవుడ్ సెలబ్రిటీలకూ ఈడీ సమన్లు ఇచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తున్నాయి.

## అధికారం నుంచి హంగ్ దాకా..

హైదరాబాద్, నవంబర్ 7, :ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ బీజేపీలో ఏదో జరుగుతోంది. అధికారం కోసం పడుతున్న తాపత్రయంలో ఆ పార్టీ అధిష్ఠానం తప్పుటడుగులు వేస్తూ బలమైన నేతలను కూడా దూరం చేసుకుంటోంది. బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రాష్ట్ర బీజేపీ బలంగా ఉంది. అధికార బీఆర్ఎస్ ను, కాంగ్రెస్ ను కూడా దీటుగా ఎదుర్కొంది.రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బీజేపీయే అని అప్పట్లో పరిశీలకులు కూడా భావించారు. కానీ ఎప్పుడైతే బండి సంజయ్ ను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించిన క్షణం నుంచీ రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి సర్కస్ లో జారుడుబండ మీద బ్యాలెన్స్ చేయడానికి ప్రయత్నిస్తున్న జోకర్ లా మారిపోయింది. అధికారం అన్న ధీమా నుంచి.. రాష్ట్రంలో హంగ్ వస్తే చాలు చక్రం తిప్పేద్దామన్న స్థాయికి పడిపోయింది. ఇక సాధారణంగా బీజేపీలోకి బయట నుంచి వచ్చి చేరిన వారు ఇమడలేరు. హిందుత్వ భావజానం, ఆర్ఎస్ఎస్ బీజేపీకి మెంటార్ గా వ్యవహరించడం.. అన్నిటికీ మించి బీజేపీలోకి బయటి పార్టీలకు వచ్చిన వారిని తొలి నుంచీ పార్టీలో ఉన్నవారు మనస్ఫూర్తిగా కలుపుకునే పరిస్థితి లేకపోవడం సహజపరిణామంగా అంతా భావించేవారు.అయితే బీజేపీ నాయకత్వం మోడీ, షా చేతులలోకి వచ్చిన తరువాత పార్టీలో ఆ పరిస్థితి మారిపోయింది. సిద్ధాంతం కంటే ఓట్లు, సీట్ల లెక్కలకే బీజేపీ హైకమాండ్ ప్రాధాన్యం ఇవ్వడంతో దేశ వ్యాప్తంగా బీజేపీకీ ఇతర పార్టీలకీ, మరీ ముఖ్యంగా కాంగ్రెస్ కూ తేడా లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో పార్టీలో తొలి నుంచి ఉన్నవారూ, తరువాత వచ్చి చేరిన వారి మధ్య అగాధం ఏర్పడింది. అది పెరుగుతూ వస్తోంది. మిగిలిన అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలో ఈ పరిస్థితి మరింత ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించడం వెనుక ఈటల వంటి వారి అసంతృప్తే కారణమని పార్టీ శ్రేణులే అంటున్నాయి. ఆ తరువాత ఎన్నికలు దగ్గరపడిన తరువాత బండి సంజయ్ ప్రాధాన్యతను ఒకింత ఆలస్యంగానైనా గుర్తించిన బీజేపీ అధిష్ఠానం ఆయనకు స్టార్ క్యాంపెయినర్ హోదా ఇచ్చి.. ప్రచారం కోసం హెలికాప్టర్ కూడా కేటాయించింది. ఇక ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో కూడా ఈటలకు ప్రాధాన్యత తగ్గించింది. దీంతో కేసీఆర్ ను ఓడించేందుకు గజ్వేల్ బరిలో నిలబడతానని ప్రకటించి, అందుకు అధిష్ఠానాన్ని సైతం ఒప్పించిన ఈటల ఇప్పుడు వెనక్కు తగ్గినట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. తనను నమ్ముకు వచ్చిన వారికి పార్టీ అధిష్ఠానం పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఈటల అలకబూనడమే అంటున్నారు.

## ఏపీకి ప్రత్యేక స్టేటస్ ఇచ్చారా..? ప్రధాని మోదీ సభకు ఎలా వెళ్తావ్..? పవన్‌కు వీహెచ్ ప్రశ్న



హైదరాబాద్: ప్రజాపాలన ప్రతినిధి:సినీ నటుడు పవన్ కల్యాణ్‌కు ఉన్న ఇమేజ్‌ను తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వాడుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంత రావు(వీహెచ్) అన్నారు. హైదరాబాద్‌లో బీజేపీ ఏర్పాటు చేసిన బీసీ ఆత్మగౌరవ సభలో ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి పవన్ కల్యాణ్ వేదిక పంచుకోవడంపై ఆయన స్పందించారు. బీజేపీ సభలో పవన్ కల్యాణ్ పాల్గొనడం సరికాదన్నారు. కాపులను ఇంకా బీసీల్లో ఇంకా కలపలేదని.. బీజేపీ సభకు కాపు సామాజిక వర్గానికి చెందిన పవన్ ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. అలాగే ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని గతంలో పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారని గుర్తుచేశారు. అయితే ఈ డిమాండ్‌ను బీజేపీ నెరవేర్చలేదని.. అయినా నేడు వారి సభలకు పవన్ ఎలా వెళతారని వీహెచ్ ప్రశ్నలు గుప్పించారు.

## అదిలాబాద్ కాంగ్రెస్ కు షాక్...

అదిలాబాద్, నవంబర్ 7, ప్రజాపాలన ప్రతినిధి::ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిత్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, ఆదిలాబాద్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు అంబకంటి అశోక్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. ఆదిలాబాద్ మండల అధ్యక్షులు సంజయ్ దూబే మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు మైనార్టీ సెల్ సేవాదళ్ పలువురు రాజీనామా చేశారు. ఇటివలే అమెరికా నుండి కొత్తగా వచ్చిన ఎన్ఆర్ఐ, ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న కంది శ్రీనివాస్ రెడ్డికి ఆదిలాబాద్ కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడారు. ముగ్గురు సీనియర్లతో సంజీవ రెడ్డి ఇండిపెండెంట్ గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. తనకు డబ్బులు ఉన్నాయని అహంకారంతో కాంగ్రెస్ అభ్యర్థి ఓటుకు 10,000 ఇస్తామని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హైకమాండ్ సైతం తమకు అన్యాయం చేసిందన్నారు.పార్టీలో కొత్త అధ్యక్షుడు వచ్చిన తర్వాత డబ్బులకే ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని కనీసం ఐదేళ్లు కూడా పార్టీలో పనిచేయని వారికి టికెట్లు ఇచ్చి కార్యకర్తల గొంతు కోశారన్నారు. రేవంత్ రెడ్డి తమను ఉంటే ఉండండి పోతే పోనీ అని అన్న అహంకారంతో వ్యవహరిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తాము మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నామన్నారు. డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పని చేశామని ఈ రోజు రాజీనామా చేస్తున్న అని చెప్పడానికి నోరు కూడా రావడం లేదని భావోద్వేగానికి గురయ్యారు. తన జీవితం మొత్తం పార్టీకి అంకితం చేస్తే పార్టీ తమని కాదని ఇతరులకు టికెట్ ఇచ్చిందన్నారు. 20 ఏళ్ల అనుబంధాన్ని తెంచుకోవాల్సి వస్తుందని కన్నీరు పెట్టుకున్నారు. చెన్నూర్ టికెట్ ను ఆశించి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి బోడ జనార్దన్ సైతం పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ వివేక్ కు టికెట్టు ఇస్తున్నట్లు ఖరారు చేయడంపై ఆయన పార్టీని వీడారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి పంపించారు. బోడ జనార్దన్ ఈ నెల 7న మందమర్రిలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.బోథ్ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీలో ఇరుకులు ఎదురవుతున్నాయి. పార్టీ కోసం కష్టపడిన వారిని కాకుండా మంచిర్యాల జిల్లాలో ఉండే వెన్నెల అశోక్ కు టికెట్ ఇవ్వడంపై స్థానిక కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బిఆర్ఎస్ చెందిన ముగ్గురు కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా



జోగిపేట,నవంబర్7: అందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలో అధికార పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు ముక్కుమ్మడిగా రాజీనామా చేస్తున్నారు. ఈనెల 8నబుధవారం జోగిపేట క్లాక్ టవర్ వద్ద సిడబ్ల్యుసి మెంబర్, కాంగ్రెస్ పార్టీ అందోల్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో వీరు కాంగ్రెస్ లో చేరనున్నారు. మంగళవారం జోగిపేట మున్సిపల్ పట్టణంలోని బృందావన్ కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 12వ వార్డు కౌన్సిలర్ కొరబోయిన నాగరాజు (నాని),14వ వార్డు కౌన్సిలర్ దుర్గేష్, 20వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్ లు మాట్లాడుతూ, తామంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ గా ఎన్నికైన నుంచి వార్డుల అభివృద్ధి విషయంపై ఎన్నిసార్లు ఎమ్మెల్యేకు విన్నవించిన పట్టించుకోలేదని వారు ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేవని, ఈ విషయంపై ఎమ్మెల్యేతో మొర పెట్టుకున్న ఫలితం లేకపోయిందని, ఒక కౌన్సిలర్ గా డబుల్ బెడ్రూమ్ ఇండ్లను అర్హులకు ఇప్పించకపోతే ఏ మొఖం పెట్టుకొని వార్డులకు వెళ్లాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ఎజెండా అంశాలపై మాట్లాడిన సమస్యలు పరిష్కారం కాలేవన్నారు. 10 సంవత్సరాలు గడుస్తున్న అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాటి గానీ, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న క్రాంతి కిరణ్ గాని మున్సిపల్ బిల్డింగ్ నిర్మించుకోలేకపోవడం సిగ్గుగా ఉందన్నారు. వార్డుల సమస్యలు పరిష్కారానికే కాంగ్రెస్ లో చేరబోతున్నట్లు తెలిపారు. దామోదర్ రాజనర్సింహను జరుగుతున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకొని వార్డుల నెలకొన్న సమస్యలను పరిష్కరించుకుంటామన్నారు.

# చిల్డ్రన్ ట్రాఫికింగ్ కు అంతం ఎప్పుడు..?



భారతదేశవ్యాప్తంగా తప్పిపోయిన లేదా కిడ్నాప్ అయిన పిల్లల సంఖ్య దినదినం క్రమంగా పెరుగుతోంది. ఇంటి ముందు ఆడుకుంటున్న పిల్లలు, పక్క దుకాణంలో చాకొలేట్ కొనుక్కోవడానికి వెళ్లిన పిల్లలు తిరిగి మళ్లీ ఇంటికి రాలేదు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు నివాస ప్రాంతంలో వెతకడం, ఆవేదనతో పోలీసులకు సమాచారం అందిస్తున్నారు.కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం 2018 నుంచి జూన్ 2023 వరకు దేశవ్యాప్తంగా 2,75,125 మంది బాలలు తప్పిపోయారని పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. నేడు భారతంలో గంటకు ఎనిమిది పిల్లలు తప్పిపోతున్నారు. వీరిలో 62,237 మంది బాలురు, 2,12,825 మంది బాలికలు ఉన్నారు. పోలీసు యంత్రాంగం, పౌర సమాజం చొరవతో తప్పిపోయిన పిల్లల్లో 2,40,502 మంది బాలలు దొరికినప్పటికీ 34,623 మంది ఇప్పటికీ దొరకలేదు. వాడల్లో ఆడుకుంటున్న పిల్లల్ని చాకచక్యంగా దొంగిలించే ముఠాలు వారిని అక్రమ రవాణా చేసి సుదూర ప్రాంత పట్టణాల్లో వెట్టి చాకిరి లేదా వ్యభిచార వృత్తిలోకి బలవంతంగా దించడం నమ్మలేని నిజం అని తెలుస్తున్నది. పలు సందర్భాల్లో పిల్లల ఆచూకీ దొరకడం లేదు. ఇలా పిల్లలు తప్పిపోయిన సందర్భాల్లో తిరిగి వెతికి గుర్తించడంతో ఆయా కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకుంటున్నారు. పిల్లల్ని దొంగిలించే ముఠాల చేతిలో చిక్కిన బాలలు దొరకడం అరుదుగా జరుగుతున్నది. బాలల అక్రమ రవాణా వ్యవస్థ వేళ్లూనుకొని బలపడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అక్రమ రవాణా విష వలయంలో చిక్కిన పిల్లల జీవితాలు ఛిద్రం కావడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. రోడ్ల వెంట నిద్రించే కూలీలు, స్లమ్స్, పేదల నివాస స్థలాల నుంచి పిల్లల్ని దొంగలించడం అధికంగా జరుగుతున్నది. ఢిల్లీ, కలకత్తా, ముంబాయి లాంటి పట్టణాలకు చెందిన సంతానంతో లేని తల్లితండ్రులకు అమ్మడం కూడా ఒక మంచి ఆదాయంగా అక్రమార్కులు ఎంచుకోవడం విచారకరం. దేశంలో దొంగిలించిన పిల్లల్ని చీకటి వ్యాపార సంస్థలకు గరిష్టంగా రూ. 2 – 5 లక్షల ధర వరకు కూడా అమ్మడం జరుగుతున్నది. ఎంపీలో 61,102 మంది పిల్లలు(అందులో 49,024 బాలికలు), పశ్చిమ బెంగాల్‌లో 49,129 మంది (41,808 బాలికలు), కర్నాటకలో 27,528 మంది (18,893 బాలికలు), గుజరాత్‌లో 20,081 మంది (16,432 బాలికలు), ఢిల్లీలో 22,964 మంది పిల్లలు (15,363 బాలికలు) తప్పిపోయారని గణాంకాలు తెలుపుతున్నాయి. 2022 లో 11,717 మంది బాలలు తప్పిపోయారని, అందులో 34 శాతం అనగా 3,974 మంది మాత్రమే దొరికారని, ఇప్పటికీ 7,698 మంది ఆచూకీ దొరకలేదని తేలింది. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన భారత ప్రభుత్వం 'జువెనైల్ జస్టిస్ ఆక్ట్ (బాలల న్యాయ చట్టం), 2015' తీసుకువచ్చినప్పటికీ పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించకపోవడం విచారకరం. ఒకప్పుడు పట్టణ పిల్లల్ని మాత్రమే దొంగిలించే దుర్మార్గులు నేడు గ్రామీణ పిల్లల్ని కూడా దొంగిలించే స్థాయికి దిగజారడం ప్రమాదకర పరిస్థితులకు అద్దం పడుతున్నది. బిక్షాటన వృత్తి ఓ ఆదాయ పరిశ్రమగా వెలిసింది. దొంగిలించిన లేదా కిడ్నాప్ చేసిన పిల్లల్ని మహానగరాల్లో బిక్షాటన గ్రూపులకు అమ్మడం, ఆ పిల్లల్ని దేవాలయాలు/ బస్ కూడళ్లు/రైల్వే స్టేషన్లు/ ప్రధాన మార్కెట్ ఏరియాల్లో భిక్షాటనకు వినియోగించడం కూడా లాభసాటి వ్యాపారం అవుతున్నది. బెంగాల్‌లోకి కొన్ని గ్రామాల నిరుపేద కుటుంబాలు పిల్లల్ని అమ్మడానికి కూడా వెనకాడడం లేదు. భారతదేశంలో దాదాపు 15 లక్షల మంది భిక్షగాళ్లు ఉన్నట్లు అంచనా. భిక్షాటన చేసే వారి సంఖ్య పశ్చిమ బెంగాల్, యూపీల్లో అధికంగా ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా పిల్లల అక్రమ రవాణా వ్యాపారం 150 బిలియన్ డాలర్లకు చేరిందని అంచనా వేశారు. అంతర్జాతీయ చీకటి వ్యాపార సామ్రాజ్యాల్లో దొంగిలించిన పిల్లల్ని 15 – 25 లక్షల డాలర్లకు కూడా అమ్మడం జరుగుతున్నట్లు తేలింది. నేటి బాలలే రేపటి పౌరులు. బాల్యం ఓ అపురూప జీవన దశ. పిల్లల బాల్యాన్ని నిర్లక్ష్యం చేసిన సమాజం భవిష్యత్ అంధకారమే. బాలల్ని పువ్వుల్లో పెట్టుకుని పెంచాలి. బాలల భద్రత, సంక్షేమం ప్రభుత్వాల ప్రాధాన్యం కావాలి. బాలలు తప్పిపోవడం లేదా కిడ్నాపింగ్‌కు గురికావడం ప్రభుత్వాల, పౌర సమాజ నిర్లక్ష్యమే. బాలల పరిరక్షణకు పటిష్ట చట్టాలు, అక్రమ రవాణా చేసిన వారికి కఠిన శిక్షలు అమలు పరచాలి. నేటి భారత పిల్లల భద్రతకు గొడుగు పట్టాలి. చిన్నారుల జీవితాలను ఆదిలోనే తుంచక, సుగంధ భరితంగా వికసింపజేయాలి. పిల్లల్లో దేవుడిని చూడాలి. అక్రమార్కుల చేతులను ఆదిలోనే నిర్ధయగా నరికి వేయాలి.

# పటాన్చెరులో కాంగ్రెస్ నిరసన సెగలు

సంగారెడ్డి :పటాన్చెరు నియోజక వర్గంలో కాంగ్రెస్ నిరసన సెగలు భగ్గుమన్నాయి.కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కాట శ్రీనివాస్ గౌడ్ ఇవ్వకుండా నీలం మధు కేటాయించడంతో నిరసనలు మిన్నంటాయి. కాంగ్రెస్ పార్టీ మూడో జాబితాలో అసంతృప్తి వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్ రెడ్డి పోస్టర్లు బ్యానర్లు కాల్చి నినాదాలు చేసారు. గడిచిన 9 సంవత్సరాలుగా పార్టీని కార్యకర్తలను కాటా శ్రీనివాస్ గౌడ్ కాపాడుతూ వచ్చారని అన్నారు. 2018 ఎన్నికలలో చివరి తొమ్మిది రోజుల ముందు టికెట్ అధిష్టానం నిర్ణయించినా 80 వేల ఓట్లు కాట శ్రీనివాస్ గౌడ్ తెచ్చుకున్నారని అన్నారు. కష్టపడ్డ వారికి టికెట్టు కేటాయించకుండా కేవలం రాజకీయ ప్రలోభాలకు పార్టీలోకి వచ్చిన వారికి టికెట్ కేటాయించడం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు..

# కాంగ్రెస్ గెలుపునకు సీపీఎం అడ్డు



ఖమ్మం, నవంబర్ 7, :మోకాలడ్డారా. సిపిఐ ని ముద్దు చేసి సిపిఎం ని ఎందుకు అడ్డుకున్నారు. గెలుస్తామనే అతి దీమాతో సిపిఎం ను కాంగ్రెస్ నాయకత్వం కాదనుకుందా.. సిపిఎం అభ్యర్ధుల ప్రకటన తరువాత కాంగ్రెస్ వాస్తవం గుర్తించిందా.. వీమపక్షాల పొత్తుల వ్యవహారంలో కాంగ్రెస్ నాయకుల తీరు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుందా. సిపిఎం ను దూరం చేసుకున్న కాంగ్రెస్ ..ఖమ్మం జిల్లాలో మూల్యం చెల్లించుకోనుందా .. కాంగ్రెస్ గెలుపుకు ఎర్రజెండా అడ్డుగా నిలువనుందా రాష్ట్రంలో అధికారంలోకి రావాలని గట్టి ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ కు ఎర్రజెండా దెబ్బ రుచి చూసే పరిస్థితి కనిపిస్తుంది. పొత్తుల పేరుతో కాలయాపన చేసి కాంగ్రెస్ తమకు కాంగ్రెస్ పార్టీ తొండి రాజయకీయం చేసిందని సిపిఎం మండిపడుతుంది. కాంగ్రెస్ తీరుతో విసిగిపోయి సిపిఎం 16 స్థానాల్లో అభ్యర్ధులను ప్రకటించి కాంగ్రెస్ కు దిమ్మతిరిగేలా వ్యూహ రచన చేస్తుంది. పొత్తుకు మోకాలడ్డిన నాయకుల ఓటమే ధ్యేయంగా అభ్యర్ధుల ప్రకటన చూస్తే తెలుస్తుంది. ఖమ్మం జిల్లాలో అన్ని సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ నాయకుల ఆశలపై ఎర్ర జెండా రూపంలో నీళ్లు చల్లే పరిస్థితి వచ్చింది. పొత్తులపై హైదరాబాద్ టు హస్తినా పురం చుట్టూ తిప్పుతూ పొత్తుల వ్యవహారం నడిపిన కాంగ్రెస్ ఊరించి ఉడికించి సిపిఐ కి కన్ను గీటి హక్కున చేర్చుకున్న కాంగ్రెస్. సిపిఎం ను దూరం పెట్టడంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉందనే వార్తలతో సిపిఎం నాయకత్వం కాంగ్రెస్ తమ సత్తా రుచి చూపించాలని ఉవ్విళ్లూరుతుంది. పక్కా ప్రణాళికతో అభ్యర్ధులను ప్రకటించి కాంగ్రెస్ వెన్నులో వణుకు పుట్టిస్తుంది. రాజకీయాల్లో నాయకులు చేసే వ్యాఖ్యలు అన్ని సందర్బాల్లో పేలవన్న సంగతి కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని సిపిఎం దెప్పి పొడుస్తుంది. వామ పక్షాల పట్టును సత్తా పై భువన గిరి పార్లమెంట్ సభ్యుడు కోమటి రెడ్డి వెంకటరెడ్డి చులకన చేసి చేసిన వ్యాఖ్యలను ఎర్రజెండా మండిపడుతుంది.. కోమటి రెడ్డి చేసిన వ్యాఖ్యలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖండించకుండా మౌనం దాల్చడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతుంది. స్నేహం కావాలంటూ ఓవైపు ఎర్రజెండాల చుట్టు ప్రదక్షిణ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు నోటి దూలతో కామ్రేడ్స్ పై వ్యాఖ్యలు చేయడమేంటని వామపక్షాలు మండిపడుతున్నాయి.కమ్యూనిస్టుల ఓట్లు కాంగ్రెస్ కు బదిలీ అవుతాయి కాని కాంగ్రెస్ ఓటు సిపిఎం కు బదలాయింపు కావంటు కోమటి రెడ్డి చేసిన వ్యాఖ్యలు వామ పక్ష నాయకులు తప్పు పడుతున్నారు. కాంగ్రెస్ ఓట్లు బదలాయింపు కావంటే మీ నాయకత్వ అసమర్ధతని సిపిఎం కౌంటరిచ్చింది.. ఎప్పుడు అవాకులు చెవాకులు పేలే కోమటి రెడ్డి చూసుకుని వ్యాఖ్యలు చేయాలని ప్రదాని పదవినే కాదన్న చరిత్ర వామ పక్షాలకు ఉందన్న వాస్తవం గ్రహించాలని సిపిఎం చురకలంటించింది. గోటితో పోయేదానికి గొడ్డలి దాక తెచ్చుకున్నట్లు సిపిఎం అభ్యర్ధులను ప్రకటించిన తరువాత కాంగ్రెస్ నాయకుల్లో కాక పుట్టింది. సీనియర్ నాయకుడు జనారెడ్డి. సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క తొందర పడకండంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ సిపిఎంను దువ్వుతున్నారు. సిపిఎం పోటీ లో ఉంటే మదిర. పాలేరు. నాగార్జున సాగర్. వైరా. ఇల్లెందు. కొత్తగూడెం. ఖమ్మం. నల్లగొండ ల్లో కాంగ్రెస్ విజాయినికి కత్తెర పడేపరిస్థితి ఉండటంతో కాంగ్రెస్ నాయకుల్లో గాబరా మొదలైంది. కాంగ్రెస్ నాయకులు తొండి రాజకీయం చేసారాని ఆగ్రహంతో ఉన్న సిపిఎం నాయకత్వం కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఓటమే ధ్యేయంగా పావులు కదుపుతు కాంగ్రెస్ వణుకు పుట్టించే దిశగా కదులుతుంది. పాలేరులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ ప్రచార కమిటి చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పోటీగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీర భద్రం ఎన్నికల గోదాలో దిగుతు సవాల్ చేస్తుండటంతో కాంగ్రెస్ కు కష్టకాలమే అన్న మాట వినిపిస్తుంది. మరో వైపు బిఎస్పితో పొత్తుల మంతనాలు చేస్తున్నామని తమ్మినేని చెప్పడం చూస్తే హస్తం విస్తరించకుండా చేసే వ్యూహం తో ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.. ఎండ్ వాయిస్.. పదేళ్ల కాలంగా అధికారానికి దూరంగాఉన్న కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాదించాలని కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం విశ్వ ప్రయత్నం చేస్తుంటే రాష్ట్రంలో నాయకులు వాచాలత్వం ప్రదర్శించడంపై పార్టీలో సహితం అసహనం వ్యక్తం అవుతుంది. వామ పక్షాల అండ లేకుండా అధికారం హస్త..గతం ..చేసుకోవడం సాధ్యం కాదన్నది కాంగ్రెస్ నాయకులు తెలుసుకుంటే మంచిదనే మాట వినిపిస్తుంది

# బీఎస్పీ ఓటు...ఎవరికి చేటు..?



హైదరాబాద్, నవంబర్ 7, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న పార్టీలన్నీ తలో దిక్కు చేరిపోతున్నాయి. అయితే పొత్తులు లేకపోతే పోటీ నుంచి విరమించుకోవడం వంటివి చేస్తున్నాయి. కానీ బహుజనసమాజ్ పార్టీ మాత్రం ఆ దిశగా ఆలోచించలేదు. ఒంటరిగా పోటీ చేస్తోంది. కనీసం వంద స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే మూడు జాబితాల ద్వారా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అభ్యర్థుల్ని ఖరారు చేశారు. అందరి దృష్టిని ఆకర్షించేలా ఓ ట్రాన్స్ జెండర్‌కూ టిక్కెట్ కేటాయించారు. మరో వైపు తాను స్వయంగా జనరల్ సీటులో పోటీకి దిగారు. సిర్పూర్ నుంచి తాడోపేడో తేల్చుకుంటానంటున్నారు. దీంతో ఎన్నికల్లో బీఎస్పీ ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై రాజకీయవర్గాల్లో భిన్నమైన చర్చలు నడుస్తున్నాయి. తెలంగాణలో బహుజన్ సమాజ్ పార్టీ ఉనికి గతంలో పెద్దగా ఉండేది కాదు. ఏదైనా పార్టీలో టిక్కెట్లు దొరకని నేతలు బీఎస్పీ బీఫాం తెచ్చుకుని పోటీ చేసి తమ సత్తా చాటేవారు. 2014లో బీఎస్పీకి ఆదిలాబాద్ జిల్లాలో రెండు సీట్లు వచ్చాయి. ఇంద్రకరణ్ రెడ్డితో పాటు కోనేరు కోనప్ప బీఎస్పీ సీట్లపై గెలిచారు. కానీ వారు కేవలం బీఫాం కోసమే ఆ పార్టీలో చేరారు. ఓ రకంగా ఇండిపెండెంట్లుగా గెలిచారు. తర్వాత వారు బీఆర్ఎస్ లో చేరారు. అదే పార్టీలో కొనసాగుతున్నారు. ఇప్పుడు మరోసారి పోటీ చేస్తున్నారు. ఆ పార్టీకి స్థిరమైన నాయకత్వం లేదు. జాతీయ అధ్యక్షురాలు మాయవతి కూడా ఎప్పుడూ పెద్దగా దృష్టి పెట్టలేదు. కానీ ఐపీఎస్‌గా వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీలో చేరి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. ప్రవీణ్ కుమార్ సాదాసీదా ఐపీఎస్ కాదు. ఆయన ఐపీఎస్ అయినా.. పోస్టింగ్ మాత్రం సాంఘిక సంక్షేమ శాఖలో తీసుకున్నారు. తెలంగాణలోని గురుకుల పాఠశాలవ్యవహారాలను తొమ్మిదేళ్ల పాటు తన కనుసన్నల్లో ఉండేలా చూసుకున్నారు. "స్వేరోస్" అనే సంస్థను పాతుకుపోయేలా చేయగలిగారు. సోషల్ వెల్ఫేర్ ఏరోస్ ను స్వేరోస్ గా పిలుస్తారు. ఈ సంస్థను ప్రవీణ్ కుమార్ ప్రారంభించ లేదు. కానీ ఈ సంస్థకు వెన్నుముకగా ఆయన నిలిచారు. ప్రవీణ్ కుమార్ హయాంలో గురుకల హాస్టళ్లలో స్వేరోస్ విస్తృతంగా విస్తరించారు. మెల్లగా స్వేరో భావాజాలను దళిత కాలనీలకు విస్తరించారు. స్వేరోస్ భావజాలం.. చాప కింద నీరులా విస్తరించింది. ఇప్పుడు వీరినే ప్రవీణ్ కుమార్ తన బలంగా భావిస్తున్నారు. దళిత భావజాలాన్ని అందుకే విస్తృతంగా వినిపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రాష్ట్రంలో 63,60,158 మంది దళితులున్నారు. అంటే రాష్ట్ర జనాభాలో 17.5 శాతం. వీరు రాజకీయ పార్టీల భవితవ్యాన్ని మార్చేయగలరు. ఆ విషయం రాజకీయ పార్టీలకు తెలుసు కాబట్టే.. దళిత వాదం అందుకుంటున్నారు. అయితే.. దళితుల్లో సహజంగానే తమను పైకి రానివ్వడం లేదన్న అసంతృప్తి ఉంటుంది. ఆ అసంతృప్తి నుంచి ఇప్పటి వరకూ ఒక్క సరైన నాయకుడు పుట్టుకురాలేదు. ఇప్పుడు తాను ఆ బాధ్యత తీసుకుంటానని.. వారికి నాయకుడిగా ఎదగాలని ప్రవీణ్ కుమార్ ప్రయత్నిస్తున్నారు. దీని కోసం ఆయన చాలా కాలం నుంచే గ్రౌండ్ వర్క్ చేసుకుంటు న్నారు. దానికి స్వేరోస్‌నే సాక్ష్యం. స్వేరోస్ తెర వెనకు ప్రచారంలో సిద్ధహస్తులు. అందుకే బీజేపీ ఎంత ప్రభావం చూపిస్తుందన్నది అంచనా వేయుడం కష్టంగా మారింది. రిజర్వ్ నియోజకవర్గంలో పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ బీఎస్పీ చీఫ్ ప్రవీణ్ కుమార్ జనరల్ సీటు అయిన సిర్పూల్‌లో పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలో 90 శాతానికిపైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓట్లు ఉన్నాయి. అభ్యర్థుల విజ యంలో ఈ ఓటర్లే కీలకపాత్ర పోషిస్తారు. కొంతకాలంగా అధికార పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రవీణ్ కుమార్.. దళితులు, ఆదివాసీలు, బీసీలు, వైనారిటీల పక్షాన గళం విప్పుతున్నారు. బహుజనులకు గత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములను అభివృద్ధి పనుల పేరిట ప్రభుత్వం బలవంతంగా లాక్కోవడం, పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో పాటు నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయంపైనా ప్రశ్నిస్తున్నారు. అయితే, ఇంటర్మీడియెట్ స్టూడెంట్లకు ఉచిత భోజనం లాంటి సేవా కార్యక్రమాలతో కోనప్ప యువతకు దగ్గరయ్యారు. ఇప్పుడా యూత్ తమవైపు మళ్లుతున్నారని ప్రవీణ్ అనుచరులు నమ్ముతు న్నారు. స్వేరోస్ నాయకులు ఇప్పటికే సిర్పూర్లో దిగి, చాపకింద నీరులా ప్రచారం చేస్తున్నారు. ప్రవీణ్ కుమార్ రాజకీయ ఆశలతో వచ్చిన జేపీ, వీవీ లక్ష్మినారాయణ వంటి వారిలా కాకుండా ఓ పార్టీ రాష్ట్ర శాఖకు నాయకత్వం వహిస్తూ.. నిరంతరం పోరాడుతు న్నారు. ఆ పోరాట పటిమ ద్వారా ఓ బలమైన నాయకుడిగా ఎదిగే ప్రయత్నం చేస్తున్నారు. ఇతర పార్టీలతో పొత్తులకు అవకాశం వచ్చినా పట్టించుకోలేదు. దళిత వర్గాలను ఏకం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువ ఓట్లు పొందితే ఎవరు నష్టపోతారన్న సంగతి పక్కన పెడితే.. ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగే అవకాశం ఉంది.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 08, నవంబరు 2023

## మోడీ లేకుండానే... మిజోరం ప్రచారం...

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయాన కేంద్ర అధికార పార్టీ బిజెపి తీవ్ర సంక్షోభంలోకి వెళ్తున్నట్లు వారి చర్యలు తెలియజేస్తున్నాయి. గత తొమ్మిదేళ్లుగా అవలంబిస్తున్న ప్రచార వ్యూహాలు అంతగా పని చేయకపోవడం బిజెపికి నిరాశ మిగిల్చింది. హిందీ మాట్లాడే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బిజెపి వ్యతిరేక సెంటిమెంట్ బలంగా, స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ మూడు రాష్ట్రాల్లో మోడీ–అమిత్ షా ద్వయం ఇష్టం లేకపోయినా...శివరాజ్ సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్), వసుంధర రాజె సింధియా (రాజస్థాన్), రమణ్‌సింగ్ (ఛత్తీస్‌గఢ్)కు టికెట్లు ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చింది. మిజోరంలో అధికార పార్టీ 'మిజో నేషనల్ ఫ్రంట్' బిజెపిని దూరం పెడుతోంది. తెలంగాణలో బిజెపి కి ఆశ లేదు. అక్కడ బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోరు నెలకొంది. తొమ్మిదేళ్ల క్రితం కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లోనూ బిజెపి స్టార్ క్యాంపైనర్‌గా ప్రధాని వ్యవహరిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల లోనే కాదు, అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక ఎన్నికలు, ఉప ఎన్నికల్లో కూడా మోడీనే ప్రధాన ప్రచారకర్త. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు రోజుల పాటు ప్రచారం చేసిన ప్రధాని 19 ర్యాలీలు, ఆరు రోడ్ షోలలో పాల్గొన్నారు. మోడీకి పాలన కంటే సొంత పార్టీ ప్రచారమే ముఖ్యం. అలాంటిది మిజోరంలో ఈసారి ప్రచారానికి ప్రధాని దూరంగా ఉండడం సహజంగానే వార్తగా మారింది. అక్టోబర్ 30న మిజోరంలో ప్రధాని ఎన్నికల ప్రచారం నిర్వహించాల్సి ఉంది. మిజో యేతర జనాభా అధికంగా ఉన్న మామిత్‌లో ప్రధాని బహిరంగ సభకు ఏర్పాట్లు జరిగాయి. అయితే ప్రధానితో వేదిక పంచుకోవడానికి తాను సిద్ధంగా లేనని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎన్డీయే నేత జోరమ్ తంగ చెప్పడంతో మోడీ సిగ్గుతో ప్రచారం నుంచి తప్పుకున్నారు. మణిపూర్‌లో డజన్ల కొద్దీ క్రైస్తవ చర్చిలను తగలబెట్టారు. అలాంటి బిజెపి ప్రధానితో వేదికను ఎలా పంచుకుంటామని జోరమ్ తంగ ప్రశ్నించారు. మిజోరం క్రైస్తవుల మెజారిటీ ఉన్న రాష్ట్రం. మయన్మార్ శరణార్థుల బయోమెట్రిక్ డేటా సేకరించాలని కేంద్రం చేసిన అభ్యర్థనను మిజోరం ప్రభుత్వం పట్టించుకోలేదు. మిజో నేషనల్ ఫ్రంట్ కూడా ఏకరూప పౌర స్మృతి (యుసిసి)ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించింది. ఎన్డీయే పక్షమైనప్పటికీ మోడీ ప్రభుత్వాన్ని విశ్వాసంలోకి తీసుకోవడానికి ఎంఎన్ఎఫ్ సిద్ధంగా లేదు. ఈ స్థితిలో మోడీ మిజోరం పర్యటనకు దూరంగా ఉన్నారు. మిజోరంలో ప్రచారానికి దూరంగా ఉండేందుకు ప్రధానిని ప్రేరేపించిన మరొక అంశాన్ని కూడా ప్రస్తావించుకోవాలి. మిజోరం వెళితే మణిపూర్‌లో ఎందుకు పర్యటించ డంలేదన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. మే 3వ తేదీన మణిపూర్‌లో మారణహోమం ప్రారంభమైంది. నవంబర్ 3కి ఆరు నెలలు పూర్తవుతుంది. మోడీ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మణిపూర్‌లో పర్యటించలేదు. బ్రిడ్జిలు, రోడ్లు, వందేభారత్ రైళ్లకు పచ్చ జెండా ఊపేందుకు తీరిక వుంది కానీ...డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉన్న మణిపూర్‌లో పర్యటించడానికి ప్రధానికి తీరిక దొరకలేదని ప్రతిపక్షం ఇప్పటికే ఎద్దేవా చేసింది. ఒకవేళ మోడీ మిజోరం పర్యటించినట్లయితే... పక్కనే వున్న మణిపూర్ బాధితులను పరామర్శించాలన్న విపక్షాల డిమాండ్ ఊపందుకుంటుంది. ఈ కారణంగానే మోడీ మిజోరం ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఇది మోడీకి, బిజెపి కి గట్టి దెబ్బ. మోడీ, అమిత్ షాలు ఇప్పుడు హిందీ భాషా రాష్ట్రాల్లో బిజెపి వ్యతిరేక సెంటిమెంట్‌ను ఎలా అధిగమించాలనే అంశంపై పరిశోధనలు చేస్తున్నారు. హిందీ ప్రాంతంలోని మూడు రాష్ట్రాల్లో మత విద్వేషాలను తీవ్రం చేసే తన రెగ్యులర్ ఎజెండాకు తిరిగి వెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే మోడీ–మందిరం, సనాతన ధర్మం వంటి అంశాలను బిజెపి నేతల చేత లేవనెత్తించారు. ఈ ఎన్నికల వ్యూహంలో భాగంగానే రామక్షేత్ర అంశం తిరిగి ముందుకొచ్చింది. జనవరి 22న అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. అయితే ఈ అంశం మునుపటి లాగా ఓటర్లను ప్రభావితం చేయకపోవడం, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపలేక పోవడం బిజెపిని కలవరపెడుతోంది. అయినప్పటికీ మధ్యప్రదేశ్, ఇతర చోట్ల బిజెపి ఎన్నికల ప్రచారంలో అయోధ్య ఆలయ అంశాన్ని విస్తృతంగా ఉపయోగించారు. అక్టోబర్ 28 నుండి 30 వరకు మధ్యప్రదేశ్‌లో ప్రచారం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా లేవనెత్తిన ప్రధాన అంశం రామమందిరమే. గతంలో డిఎంకే మంత్రి సనాతన ధర్మానికి వ్యతిరేకంగా తెరపైకి రాగానే...దాన్ని ప్రధాన ఎన్నికల అంశంగా మార్చేందుకు మోడీ సహా ముఖ్య నేతలంతా సిద్ధమయ్యారు. కానీ అది కూడా తగినంత దృష్టిని ఆకర్షించలేదు. హిందీ భాష వంటి వివాదాస్పద అంశాలను తెరపైకి తెచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాన్నివ్వకపోవడం బిజెపి వర్గాలను నిరాశకు గురిచేసింది. ఇలాంటి అంశాల కంటే నిరుద్యోగం, ధరల పెరుగుదల, అవినీతి తదితరాలపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. దీంతోపాటు కుల గణన చేయాలనే విపక్షాల డిమాండ్ కూడా చర్చనీయాంశం అవుతోంది. అయితే అధికారం, డబ్బు బిజెపికి అనుకూల అంశాలు. బిజెపి కి ఎలాంటి రాజకీయ విలువలపైనా నమ్మకం లేదు. ఎలాగైనా గెలుపు సాధించాలన్నదే లక్ష్యం. అఖిల భారత స్థాయిలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విశాల ప్రతిపక్ష వేదిక 'ఇండియా'ను ఏర్పాటు చేసినప్పటికీ, అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ చొరవతో ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా లేకపోవడం శోచనీయం. ఉదాహరణకు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసేందుకు సమాజ్‌వాది పార్టీ సిద్ధమైంది. ఉత్తరప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న మధ్యప్రదేశ్ జిల్లాల్లో సమాజ్‌వాది పార్టీ ప్రభావం ఉంది. గతసారి ఎస్.పి కి ఒక్క సీటు వచ్చింది. నాలుగు నుంచి ఆరు సీట్లు ఇస్తే పొత్తు పెట్టుకోవచ్చని ఎస్.పి తెలియజేసింది. ఎస్.పి నేత అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ కూటమి ఏర్పాటు కానుందని సమాచారం. అయితే ఎస్.పి సిట్టింగ్ సీటుతో సహా ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించడంతో పొత్తు కుప్పకూలింది. దాంతో అఖిలేష్ యాదవ్ మరింత ముందుకెళ్లిపోయి....లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు సీటు ఇచ్చేందుకు తాను సిద్ధంగా లేనన్నారు. దీన్ని బట్టి, కాంగ్రెస్ ఇతర పార్టీలను అంగీకరించలేకపోతోంది. వాటితో కలిసి ముందుకు సాగడం లేదన్న వాస్తవం అర్థమౌతున్నది. రాజస్థాన్‌లోనూ ఇదే పరిస్థితి. తెలంగాణ సంగతి సరేసరి. కాంగ్రెస్ ఒక్కటే బిజెపి ని గద్దె దించలేదనే రాజకీయ వాస్తవాన్ని అంగీకరించడానికి వారు ఇప్పటికీ సిద్ధంగా లేరు. లోక్‌సభ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ ఇదే విధానాన్ని అవలంబిస్తే ఆత్మహత్యా సదృశ్యమే అవుతుంది.

# సోషలిజమే భవిష్యత్తు కావాలి...

''రానున్న కాలంలో సోషలిజమా లేక క్రూరమైన అనాగరిక సమాజమా తేల్చుకోవాల్సిన పరిస్థితి మానవాళి ముందుకు వస్తుంది'' అని 150 సంవత్సరాల క్రితమే మార్క్స్ మహనీయుడు హెచ్చరించాడు. ఆ హెచ్చరిక నేటి ప్రపంచానికి, అందులో మన దేశానికి సరిగ్గా సరిపోతుంది. నేడు సాధారణ మనిషి తాను ఓ అల్లకల్లోల ప్రపంచంలో ఉన్నాననిపించడం సహజం. కానీ కొంచెం లోతుగా ఆలోచిస్తే విరుద్ధ శక్తులను తన గర్భంలో ''ప్రపంచం పురిటి నొప్పులు పడుతున్నది.'' అన్న మార్క్స్ మాటలు ఈ రోజు పరిస్థితులకు సరిపోతాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఆరంభం అయిన తరువాత 1929–30 అతి పెద్ద ఆర్థిక సంక్షోభం (గ్రేట్ డిప్రెషన్) కన్నా ఉధృతమైన, సుదీర్ఘమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్న కొద్దీ మన దేశంలో లాగానే అనేక దేశాలలో పచ్చి మితవాద ఫాసిస్టు తరహా ప్రభుత్వాలు ఏర్పడుతు న్నాయి. మానవాళి రూపొందించు కున్న ప్రగతిశీల, ప్రజాతంత్ర, లౌకిక విలువలన్నింటి మీద పైశాచిక దాడులు జరుగుతున్నాయి. మహిళల మీద అత్యాచారాలు, అల్ప జాతులు, కులాల మీద హింస పేట్రేగిపోతు న్నది. వెరసి క్రూరమైన మధ్య యుగాలకు మళ్ళించే ప్రక్రియను ఫాసిస్టు తరహా ప్రభుత్వాలు తీవ్రత రం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 20వ శతాబ్దం చివరి వరకూ కనవడ్డ ప్రపంచశాంతి అనే లక్ష్యం రష్యాలో కార్మికవర్గ ప్రభుత్వం పతనం కావడంతో క్రమంగా మసకబారి పోయింది. రెండవ ప్రపంచ యుద్ధంలో చావు దెబ్బలు తిని అమెరికా మిన హా మిగిలిన సామ్రాజ్యవాద దేశాలు చతికిలపడ్డాయి. ఇంగ్లాండ్ ప్రపంచ అధిపత్య స్థానాన్ని అమెరికా కైవసం చేసుకున్నది. ప్రపంచ యుద్ధం ముగిసిన మరుక్షణం నుండి సోవియట్ సోషలిస్ట్ రష్యాని బలహీన పరచడానికి అమెరికా పూనుకున్నది. ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రారంభించింది. 1990లలో రష్యా తదితర దేశాల్లో సోషలిస్టు వ్యవస్థలు కూలిపోయిన తర్వాత 30 సంవత్సరాల పాటు అమెరికా నాయకత్వాన సామ్రాజ్యవాద దేశాల ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది. కానీ 2008లో అమెరికాలోనే ఆరంభమైన ఆర్థిక సంక్షోభం ప్రపంచం మొత్తాన్ని చుట్టుముట్టడంతో అమెరికాతో సహా సామ్రాజ్యవాద దేశాలు, మొత్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థే కోలుకోలేని ఇరుకున పడిపోయింది. పర్యవసానంగా యుద్ధాలు, ఘర్షణలు, మారణహోమాలు ప్రపంచమంతా నిత్యకృత్యమయ్యాయి. యుఎన్‌సిహెచ్ఆర్ 2023 జూన్ 30 నాటికి విడుదల చేసిన సమాచారం ప్రకారం 32 దేశాలు తీవ్రమైన యుద్ధాల్లో మునిగి ఉన్నాయి. 11 కోట్ల 72 లక్షల మంది తమ దేశాలను విడిచిపెట్టి అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఇతర దేశాల్లో తలదాచుకుంటున్నారు. ఈ




క్రమంలో పెట్టుబడిదారీ ప్రపంచాన్ని కూడగట్టడానికి అమెరికన్ సామ్రాజ్యవాదం ''నూతన ప్రచ్ఛన్న యుద్ధానికి'' (న్యూ కోల్డ్ వార్–ఎన్‌సిడబ్ల్యు) తెరలేపింది. పచ్చి చైనా వ్యతిరేకత, పాశ్చాత్య దేశాలలో ఆసియా వ్యతిరేక జాతి ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం లక్ష్యంగా ఈ నూతన ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికా. ఐక్యరాజ్యసమితి తో సహా అన్ని అంతర్జాతీయ వేదికల్ని అమెరికా నిర్వీర్యం చేస్తున్నది. అంతర్జాతీయ తీర్మానాలను మూర?ంగా ఉల్లంఘిస్తున్నది. కానీ మరోవైపు సామ్రాజ్య వాద దేశాలకు వ్యతిరేకంగా బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) వంటి వేదికలు పుట్టుకొ స్తున్నాయి. ఇప్పుడు నలభై దేశాలు ఇందులో తమకు సభ్యత్వం కావాలని దరఖాస్తులు పెట్టుకున్నాయి. యుద్ధం–శాంతి, పర్యావరణం, అసమాన తలు లేని అభివృద్ధి శరణార్థుల వంటి అంశాలపై జరుగుతున్న చర్చలలో తీర్మానా లలో అంతర్జాతీయ వేదికల్లో అమెరికా ఒంటరిపాటు అవటం చూస్తున్నాం.

**చరిత్ర ఏం చెబుతోంది ?**

పరిస్థితులు నిరంతరం మారుతూనే ఉంటాయి. కానీ చరిత్ర అనేక పాఠాలను నేటి తరాలకు నేర్పుతూనే ఉంటుంది. అందులో కొన్ని చారిత్రక ఘటనలూ, వాటి ప్రభావాలు, అవి నేర్పే గుణపాఠాలు చిరస్థాయిగా ఉంటా యి. అటువంటి ఓ మహత్తర చారిత్రక పాఠమే రష్యన్ కార్మికవర్గ మహా విప్లవం. 1917 నవంబర్ 7న జయప్రదమైన ఆ మహా విప్లవం మానవ సమాజ చరిత్రను దోపిడీ రహిత ప్రపంచం వైపు మళ్లించింది. నేడు రష్యాలో కార్మిక వర్గ రాజ్యం, సోషలిస్టు వ్యవస్థ లేనప్పటికీ ఆ విప్లవ ప్రకంపనలు ప్రపంచాన్ని కుదిపేస్తూనే ఉన్నాయి అనడం అతిశయోక్తి కాదు. యుద్ధ రహిత, శాంతియుత ప్రపంచాన్ని సృష్టించగల శక్తి ఆధునిక కార్మిక వర్గానికే ఉంటుందన్న చారిత్రక సత్యాన్ని ఆ కార్మిక వర్గ విప్లవం నిరూపించింది.ఆ విప్లవం జయప్రదం అయింది భయానకమైన మొదటి ప్రపంచ యుద్ధం సాగుతున్న కాలంలో. రెండవ ఇంటర్నేషనల్ నాయకత్వం ఆ యుద్ధానికి కారణమైన తమ తమ దేశాల పాలకుల ముందు మోకరిల్లి యుద్ధాన్ని ఆపండని ప్రాధేయపడ్డారు. ఆ సందర్భంలో లెనిన్ ''పెట్టుబడి శక్తిని కూలదోయకుండా కార్మికవర్గం చేతిలోకి అధికారం మారకుండా శాంతిని సాధించలేం. సామ్రాజ్యవాద యుద్ధం నుంచి బయటపడలేం'' అన్నాడు. దీనికి ఆయన కారల్ మార్క్స్ బోధనలను ప్రామాణికంగా తీసుకున్నాడు. మార్క్స్ పెట్టుబడిదారీ వ్యవస్థను ఆసాంతం స్కాన్ చేసి మూడు ప్రధాన లక్షణాలను గుర్తించాడు. ఒకటి–ఆర్థిక సంక్షోభాలు, రెండు–అసమాన అభివృద్ధి, మూడు–పై రెండింటి పర్యవసానంగా నిరంతరం యుద్ధాలు. '....పెట్టుబడిదారీ రాజ్యాలు దాని సాంఘిక వ్యవస్థలోని నిత్యం పెరిగే ముడి సరుకుల అవసరం, మార్కెట్లు, చౌకగా దొరికే శ్రమశక్తి వంటి పరిణామాల పర్యవసానంగా నిరంతరం యుద్ధాలకు దిగుతాయి. యుద్ధాలను నివారించాలంటే వాటి ప్రధాన కారణాన్ని నిర్మూలించాలి. అంటే పెట్టుబడిదారీ వ్యవస్థ స్థానంలో సోషలిస్టు వ్యవస్థను నిలబెట్టాలి'' అని చెప్పాడు.ప్రపంచ శాంతి శాశ్వతంగా నిలబడాలంటే ప్రపంచంలో సోషలిజం ఒక బలమైన శక్తిగా నిర్మితం కావాలి. ఆ శక్తి ఆధునిక కార్మిక వర్గానికే ఉంటుందని మార్క్స్, ఏంగెల్స్‌లు పెట్టుబడిదారీ వ్యవస్థ ఊపందుకుంటున్న దశలోనే (19వ శతాబ్దం ఆరంభం నుండే) గ్రహించారు. 1864లో మొదట అంతర్జాతీయ కార్మిక సంస్థ (మొదటి ఇంటర్నేషనల్)ని ప్రారంభించారు. 1870ల నాటికి ఫ్రాన్స్, జర్మనీల మధ్య భీకరమైన యుద్ధం మొదలయ్యింది. ఇరు దేశాలలోనూ పెట్టుబడిదారీ పాలకులు జాతి ఉన్మాదాలను రెచ్చగొట్టి యుద్ధానికి తమ దేశ ప్రజల్లో మద్దతు కూడగట్టడానికి ప్రయత్నిస్తుంటే, ఇరు దేశాలలో కార్మిక వర్గం ఈ యుద్ధాల వలన శ్రామిక వర్గానికి కష్టాలే తప్ప లాభం ఉండదని, అందువలన ఇరు దేశాల కార్మికులనూ కార్మిక వర్గ అంతర్జాతీయతపై నిలబెడదామని, యుద్ధాన్ని వ్యతిరేకిద్దామని సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గొప్ప ఉదాహరణగా పేర్కొన్నారు. సకల దేశ కార్మికులారా ఏకం కండు... జయించడానికి ఓ ప్రపంచముంది'' అని ప్రపంచ కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. యుద్ధం–శాంతి సమస్యకు శాశ్వత ముగింపుని వివరిస్తూ ''ఆర్థిక కష్టాలు, రాజకీయ చేతగానితనం సృష్టించే గత సమాజాలకు భిన్నంగా ఓ నూతన సమాజం మొగ్గ తొడుగుతున్నది. దాని అంతర్జాతీయ విధానం శాంతి. కారణం (ప్రతి దేశంలో) దాని జాతీయ పాలకులు ఒకరే. – వారే శ్రామికులు'' అని స్పష్టం చేశారు. కాగితంపై ఈ రాతల సిరా ఆరకముందే 1871లో పారిస్ కార్మికులు కార్మిక రాజ్య స్థాపన (పారిస్ కమ్యూన్) చేసి 72 రోజులపాటు పాలించారు. భరించలేని పెట్టుబడిదారీ వర్గం, తన ఆగర్భ శత్రువులైన ఫ్యూడల్ పాలకులతో కలిసి రక్తపుటేరుల్లో ముంచి సంబరాలు చేసుకున్నారు. కానీ వారి సంతోషం తెల్లారకుండానే రష్యాలో కార్మిక వర్గం విప్లవాలను ఆవిష్కరించింది. 1905 విప్లవాన్ని అణిచివేసినా మరల 12 సంవత్సరాలలోనే మహత్తర శ్రామిక విప్లవాన్ని జయప్రదం చేసి తొలి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించింది రష్యన్ కార్మిక వర్గం. అధికారంలోకి రాగానే కార్మిక రాజ్యం ప్రపంచ యుద్ధం నుండి వైదొలుగుతూ ప్రకటన గావించింది. మొదటి ప్రపంచ యుద్ధాన్ని తొలి కార్మిక రాజ్యం అంతం చేసింది. 20 సంవత్సరాలు కూడా తిరగకుండా మరలా వచ్చిన రెండో ప్రపంచ యుద్ధంలో (1939–45) నగం కాలం సామ్రాజ్యవాదం తొలి సోషలిస్ట్ రాజ్యం సోవియట్ రష్యాను కూల్చడానికే వెచ్చించింది. వీరోచితమైన ఎర్రసైన్యం, అశేష ప్రజా బలంతో హిట్లర్‌ని మట్టి కరిపించింది. ఫాసిస్టు యుద్ధం నుండి ప్రపంచాన్ని విముక్తి చేసింది. ఆ విధంగా యుద్ధాలనే కాదు, ఫాసిజాన్ని కూడా ఓడించగలిగిన శక్తి కమ్యూనిజానికి, కార్మికవర్గ విప్లవాలకే వుంటుందని రష్యన్ కార్మికవర్గ మహావిప్లవం నిరూపించింది.

**సోషలిజం సాధనే లక్ష్యం కావాలి...**

అందువలన రష్యన్ కార్మిక వర్గ మహా విప్లవ స్ఫూర్తితో కార్మిక వర్గాన్ని విప్లవోన్ముఖులను చేయడమే ప్రధాన కర్తవ్యంగా కృషి ద్విగుణీకృతం కావాలి. అమెరికా తో సహా అన్ని పారిశ్రామిక, అభివృద్ధి చెందిన దేశాలలో సైతం పెట్టుబడిదారీ వ్యవస్థ ఇంక ఫలితాలనివ్వ లేవన్నది జనానికి తేలిపోతున్నది. ప్రత్యామ్నాయం కోసం ముఖ్యంగా యువత వెతుకులాడుతున్న తరుణమిది. కార్మిక, ఉద్యోగ, శ్రామిక పోరాటాలు విస్తృతమవుతున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం చూపలేని స్థితికి మన దేశంలో లాగానే అనేక దేశాల్లో పాలకులు చేరుకున్నారు. రష్యాలో సోషలిస్టు వ్యవస్థ తొలి కార్మిక రాజ్యం కూలి ముప్పై సంవత్సరాలు గడిచిందో లేదో సోషలిజం తిరిగి ప్రపంచ ఎజెండాలోకి వచ్చేసింది. ఆకలి, పేదరికం, నిరుద్యోగం, అవిద్య, ఆర్థిక అసమానతలు లేని, మనిషిని మనిషి దోపిడీ చేయని ఓ ఉన్నత ప్రగతి శీల మానవ సమాజం సోషలిజంలోనే సాధ్యమవుతుందన్న స్పృహ ప్రపంచానికి కలగడం మొదలైంది. ఈ స్థితిలో ఐక్య పోరాటాలు, విశాల ఉద్యమాలు పెంపొందించడమే మన కర్తవ్యం.

# సంక్షా(క్షే)మం!

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల, వసతి గృహాల దుస్థితి స్వయాన హైకోర్టు జోక్యంతో మరో మారు చర్చల్లోకొచ్చింది. వెల్ఫేర్ విద్యాలయాల్లో కనీస మాత్రంగానైనా సదుపాయాల్లేక సమస్యలతో కునారిల్లుతున్నాయని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు తరచూ ఆందోళన చెందుతున్నా ప్రభుత్వంలో చలనం లేదు. సామాజిక కార్యకర్త ఒకరు ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిన దరిమిలా హైకోర్టు స్పందించి బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి వసతి గృహంలో పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని తూర్పుగోదావరి ప్రిన్సిపల్ జిల్లా జడ్జిని ఆదేశించింది. విచారణ జరిపి హైకోర్టుకు పంపిన నివేదికలో పేర్కొన్న దారుణాలు హైకోర్టునే దిగ్భ్రాంతి కలిగించాయి. నాలుగొందల మంది విద్యార్థులున్న హాస్టల్‌లో రెండంటే రెండే టాయిలెట్లున్నాయి. బెడ్లు లేక పిల్లలు కింద పడుకుంటున్నారు. చలికాలంలో దుప్పట్లూ ఇవ్వలేదు. ఇటువంటి దయనీయ ఉదంతాలెన్నో ఆ నివేదికలో నిక్షిప్తమయ్యాయి. విస్మయం చెందిన న్యాయస్థానం, అసలు స్కూళ్లు, హాస్టళ్లపై సాంఘిక సంక్షేమ శాఖ నియంత్రణ ఉన్నదా అనే అనుమానం వెలిబుచ్చింది. గురుకుల సొసైటీ సభ్యుల పనితీరుపై విచారణకు, నిధుల నిర్వహణపై ఆడిట్‌కు, గోడి గురుకులంలో తక్షణ సదుపాయా లకు, ఉన్నత స్థాయిలో క్రమానుగత తనిఖీలకు ఆదేశాలిచ్చింది. సంక్షేమానికి కేర్ ఆఫ్ అడ్రస్ తమ ప్రభుత్వమని ముఖ్యమంత్రి, మంత్రులు వల్లె వేయని క్షణం లేదు. సంక్షేమానికి బడ్జెట్‌లో అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్నామని బస్తీమే సవాల్ అంటున్నారు. మరి వెల్ఫేర్ హాస్టల్స్, స్కూల్స్ అధ్వాన స్థితిపై ఏం సమాధానం చెబుతారు? సంక్షేమ బడులలో చదువుతున్నది సామాజికంగా వెనకబడ్డ బలహీనవర్గాలు, పేద పిల్లలే. డబ్బున్న మారాజుల పిల్లలు ఎలాగూ కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లకే వెళతారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి తరగతుల పిల్లలకు దిక్కైన సంక్షేమ పాఠశాలల్లో కనీస సదుపాయాలు కల్పించకుండా ఎలా విద్యనభ్యసిస్తారు? ఇదేనా సామాజిక న్యాయం, సాధికారత? అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, ఆంగ్ల మాధ్యమం, జగన్ మామ.. ఈ ఆశయాలు వెల్ఫేర్ స్కూళ్లను సంక్షోభంలోకి నెడితే సిద్ధిస్తాయా? ప్రస్తుతం అధికార వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తోంది. వెల్ఫేర్ హాస్టళ్లను గాలికొదిలేశాక సామాజిక సాధికారత ఏ రకంగా నెలకొంటుందో ప్రభుత్వం శెలవిస్తే బాగుంటుంది. నవరత్నాల్లో కొన్ని పథకాలకు నగదు బదిలీలు చేసి, అదే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, పేదల సంక్షేమం అనడం ప్రభుత్వ పాక్షిక దృష్టికోణం. సమాజంలో అన్ని విధాలుగా వివక్షకు గురవుతున్న తరగతుల వారు అభ్యున్నతి చెందాలంటే వారి విద్యకు తొలి ప్రాధాన్యమివ్వాలని యావత్ ప్రపంచం ఘోషిస్తోంది. సకల సౌకర్యాలతో వెల్ఫేర్ స్కూళ్లు ఏర్పాటు చేసినప్పుడే విద్య సాధ్యమవుతుంది. పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ ఛార్జీలు ఇవ్వకుండా, పాలు, కూరగాయలు, గ్యాస్ సరఫరా చేసే వెండర్లకు బిల్లులు బకాయిలు పేరబెట్టి, చివరికి మరుగుదొడ్లు శుభ్రం చేసే పారిశుధ్య కార్మికులకు జీతాలివ్వకుండా వెల్ఫేర్ స్కూళ్లల్లో చదువుకునే పిల్లలు ఐఎఎస్‌లు, ఇంజనీర్లు, సైంటిస్టులు కావాలని కోరుకోవడం ఆయా తరగతులను వంచించడమే అవుతుంది. మిణుకు మిణుకుమనే లైట్లు, , విరిగి పడే శ్లాబులు, రెక్కలు విరిగిన ఫ్యాన్లు, బయటికి వేలాడే వైర్లు, డోర్లు లేని మరుగుదొడ్లు, మూలనపడ్డ ఆర్‌ఒ ప్లాంట్లు, తుప్పుపట్టిన ట్రంకు పెట్టెలు, ప్రహరీ గోడల్లేని భవనాలు.. ఇదీ రాష్ట్రంలో అత్యధిక సంక్షేమ స్కూల్స్, హాస్టల్స్ దుస్థితి. హైకోర్టు మొట్టికాయలతోనైనా సంక్షేమ పాఠశాలల స్థితిగతుల మెరుగుదలకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. అప్పటికి వేడి చల్లార్చేందుకు ఏవో ఒకటీ అరా స్కూళ్లల్లో పైపై ఉపశమన చర్యలకు పరిమితం అయితే ప్రభుత్వంపై ప్రజల్లో, సామాజిక తరగతుల్లో నమ్మకం పోతుంది. సర్కారు ఇప్పటికైనా మేల్కోవాలి.

# కొత్త యాప్ సి-విజిల్ బ్రహ్మాస్త్రం

హైదరాబాద్, నవంబర్ 7, :ఎన్నికలు అనగానే రాజకీయ పార్టీలు, నేతలు చేసే తప్పిదాలపై ఫిర్యాదుల కోసం ఎలక్షన్ కమిషన్ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో సింపుల్ గా ఫిర్యాదులు చేసేందుకు మొబైల్ యాప్ తీసుకొచ్చింది. ఈ యాప్ ను 2018లో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ఉపయోగించారు. భారత ఎన్నికల సంఘం ప్రారంభించిన కొత్త యాప్ సి-విజిల్ బ్రహ్మాస్త్రంగా మారనుంది. ఈ అ-ఎఎఉఎఒ యాప్ లో పేర్కొన్న అన్ని ఖాళీలను పూరించడానికి, ఫాస్ట్ ట్రాక్ ఫిర్యాదు స్వీకరణ చేయడంతో పాటు సత్వర పరిష్కార వ్యవస్థను రూపొందిస్తారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నేతల ఖర్చుల వ్యయ ఉల్లంఘనలు, రూల్స్ అతిక్రమించి ఏవైనా నేతలుగానీ, కార్యకర్తలు మరెవరైనా చేసే తప్పులపై ఫిర్యాదు చేయడానికి పౌరుల కోసం తీసుకొచ్చిన మొబైల్ యాప్ అప్లికేషన్ ఇది. అ-ఎఎఉఎఒ అంటే విజిలెంట్ సిటిజన్ ఇది స్వేచ్ఛా, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో పౌరులు క్రియాశీలక పాత్రను తెలియజేప్పేందుకు ఛాన్స్ ఉంటుందని ఈసీ అధికారులు చెబుతున్నారు.ఫిర్యాదు సమయంలో ఫొటో, వీడియో అప్లోడ్ చేసే సమయంలో ఫోన్లో జీపీఆర్ఎస్ ఆన్ చేసి ఉండాలి. ఫిర్యాదు చేసే వ్యక్తులు తమ వివరాలను నమోదు చేయాల్సిన అవసరం లేదని సూచించారు. వారి వివరాలు గ్రూప్ లో ఉంటాయి. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగినప్పుడు ఫొటో కానీ, 2 నిమిషాల నిడివి ఉన్న వీడియోలు కానీ యాప్ లో అప్లోడ్ చేయాలి. సీ విజిల్ యాప్ ద్వారా వివరాలు నేరుగా జిల్లా ఎన్నికల అధికారికి చేరుతాయి. అక్కడ ఆఫీసులో అందుబాటులో ఉండే సిబ్బంది అధికారులకు, సిబ్బందికి యాప్ లో వచ్చిన ఫిర్యాదులపై స్పందించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించనున్నారు. ఫిర్యాదుదారులకు కేటాయించిన ఐడీకి తిరిగి అప్ డేట్ పంపిస్తారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకి వచ్చే అంశాలు:

నేతలు, అభ్యర్థులు వారి అనుచరులు భౌతికంగా, మానసికంగాగానీ ఓటర్లను భయాందోళనకు గురిచేయడం బహిరంగ సమావేశాల్లో విద్వేషపూరిత ప్రసంగాలతో ఓటర్లను రెచ్చగొట్టడం చేసినా కోడ్ ఉల్లంఘనే.ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు నేతలు, కార్యకర్తలు డబ్బు, మద్యం పంపిణీ చేయడంప్రచార గడువు ముగిసిన తర్వాత సైతం స్పీకర్లు వాడకం, ప్రలోభాల్లో భాగంగా వస్తువులు, సామాగ్రి పంపిణీఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో బాధ్యత రహితంగా పని చేయడం.ఎన్నికల ప్రచార నిబంధనలు ఉల్లంఘన. పైన పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకొని ఏదైనా ఒక అంశంపై ఉల్లంఘన జరిగినా సామాన్యులు ఎవరైనా ఫిర్యాదు చేయడానికి అవకాశం కల్పించారు. నిబంధనల ఉల్లంఘన జరిగితే ఫిర్యాదు చేయడం ద్వారా ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారితనం పెరిగేందుకు దోహదపడిన వారు అవుతారని ప్రజలకు ఈసీ సూచించింది.

# టీడీపీ ఓట్ల కోసమేనా..పొత్తు



హైదరాబాద్, నవంబర్ 7, : తెలంగాణలో అసెంబ్లీ ప్రచారం ఊపందుకుంది. పార్టీలు విరామం లేకుండా ప్రచారం చేస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడానికి గులాబీ పార్టీ పావులు కదుపుతుంటే... కారుకు బ్రేకులు వేయాలని హస్తం పార్టీ ఎత్తులు వేస్తోంది. తెలంగాణ విజయం సాధించి..దక్షిణాదిన కాషాయ జెండాను రెపరెపలాండించాలని బీజేపీ పైఎత్తులు వేస్తోంది. కమలం పార్టీ, జనసేన పొత్తుపై తెలంగాణలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. 2018 ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జస్ట్ ఒక్క సీటుతోనే సరిపెట్టుకుంది. హిందూత్వవాది రాజాసింగ్ గోషామహల్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తర్వాత జరిగిన ఉపఎన్నికల్లో దుబ్బాకలో రఘునందన్ రావు, హుజురాబాద్ లో ఈటల రాజేందర్ విజయం సాధించారు. దీంతో బీజేపీ బలం మూడుకు చేరుకుంది.ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ కలిసి వస్తుందని భావించినా అది జరగలేదు. శాసనసభ ఎన్నికల్లో జనసేనకు తొమ్మిది సీట్లను కేటాయించింది. మొదట జనసేన 11 చోట్ల పోటీ చేయాలని నిర్ణయించింది. ఇరు పార్టీల నేతల చర్చల 9 స్థానాలకు అంగీకారం కుదిరింది. కూకట్‌పల్లితోపాటు మరో ఎనిమిది స్థానాల్లో జనసేన పోటీ చేయనుంది. ఖమ్మం, అశ్వారావుపేట, కొత్తగూడెం, మధిర, వైరా, నాగర్‌కర్నూల్, కోదాడ, కూకట్‌పల్లి స్థానాలు కేటాయించినట్టు సమాచారం. శేరిలింగంపల్లి స్థానంపై ఇంకా పీటముడి వీడలేదు. శేరిలింగంపల్లి కోసం జనసేన పట్టుబడుతోంది. బీజేపీలోనూ శేరిలింగంపల్లి స్థానంపై తీవ్ర పోటీ నెలకొంది. ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటన తర్వాత శేరిలింగంపల్లి సీటుపై క్లారిటీ వచ్చే అవకాశముంది. బీజేపీ, జనసేన పొత్తుపై తెలంగాణలో జోరుగా చర్చ సాగుతోంది. 2018లో రెండు సీట్లు సాధించిన తెలుగుదేశం పార్టీ, ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉంది. దీనిపై అనేక రకాలుగా విమర్శలు వచ్చినా వాటిని పట్టించుకోకుండా చంద్రబాబు ఆరోగ్య పరిస్థితుల రీత్యా సైలెంట్ అయింది. పది సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించకపోయినా, ప్రతి జిల్లాలో, నియోజకవర్గాల్లో ఇప్పటికి చెక్కుచెదరని ఓటు బ్యాంక్ ఉంది. ఆ ఓటు బ్యాంక్ ను తమ వైపు తిప్పుకునేందుకు బీజేపీ, జనసేన కలిసి బరిలోకి దిగాయి. తెలుగుదేశం పార్టీకి ఉన్న ఓటు ఈ కూటమి వైపు మళ్లితే మెజార్టీ సీట్లు సాధించవచ్చన్న ధీమాలో బీజేపీ, జనసేన నేతలు ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో సీమాంధ్ర ఓటర్లు భారీగా ఉన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో పాటు తెలంగాణలోని ప్రతి నియోజకవర్గంలో టీడీపీకి ఓటర్లు ఉన్నారు. ఇవన్నీ సాలిడ్ గా కూటమికి పడతాయన్న లక్ష్యంతోనే పొత్తు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. 119 అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటికే 88 చోట్ల అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. మిగిలిన 31 స్థానాలకు 9 చోట్ల జనసేన బరిలోకి దిగనుంది. 22 స్థానాలకు కాషాయ పార్టీ అభ్యర్థులను రెండు రోజుల్లో ప్రకటించనుంది. ఎన్నికల్లో రెండు పార్టీల అభ్యర్థుల విజయానికి సమష్టిగా పని చేయాలని రెండు పార్టీల నేతలు నిర్ణయించారు.

# నల్గొండలో తల్లిని వదిలేసిన కొడుకు

నల్గొండ, నవంబర్ 7, : నవమాసాలు మోసి కని పెంచి కంటికి రెప్పలా చూసుకున్న తల్లినే వదిలించుకోవాలనుకున్నాడు ఓ ప్రబుద్ధుడు. వృద్ధురాలైన అమ్మ అనారోగ్యంతో బాధ పడుతుండగా బతికుండగానే శ్మశానంలో వదిలేశాడు. నల్గొండ జిల్లాలో జరిగిన ఈ హృదయ విదారక ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 3 రోజుల క్రితం తల్లిని శ్మశానంలో వదిలేయగా, సోమవారం గ్రామస్థులు గుర్తించి, ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వృద్ధురాలికి అల్పాహారం అందించి, అక్కడే షెడ్డులో తాత్కాలికంగా నివాసం ఏర్పాటు చేశారు. దీనిపై పోలీసులకు సమాచారం అందించగా, వారు వచ్చి ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ఏపీలోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం ఎర్రావులపాడు గ్రామానికి చెందిన వెంకటరత్నమ్మ(70)కు కుమారుడు వెంకటేశ్, ఓ కుమార్తె ఉన్నారు. కొంతకాలంగా వెంకటరత్నమ్మ అనారోగ్యంతో బాధ పడుతుండగా, కొడుకు వెంకటేశ్ తల్లిని వదిలించుకోవాలనుకున్నాడు. దీంతో శనివారం కొడుకు, కోడలు కలిసి వృద్ధురాలి చేయి విరగ్గొట్టి, నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా వద్ద శ్మశాన వాటిక వద్ద వదిలేసి వెళ్లారు. 3 రోజులుగా ఆ వృద్ధురాలు అలానే పడి ఉంది. సోమవారం పంచాయతీ కార్మికుడు విధి నిర్వహణలో భాగంగా మొక్కలకు నీరు వేసేందుకు అక్కడికి వెళ్లగా, కొన ఊపిరితో ఉన్న వృద్ధురాలిని గుర్తించి సర్పంచ్ కు సమాచారం అందించాడు. ఆయన వెంటనే అక్కడకు చేరుకుని బాధితురాలికి అల్పాహారం అందించి, అక్కడే ఓ షెడ్డు ఏర్పాటు చేశారు.విషయాన్ని పోలీసులకు తెలపగా, వారు వచ్చి వృద్ధురాలిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆమె బ్యాగులోని ఆధార్, రేషన్ కార్డు ద్వారా వివరాలు సేకరించారు. ఈ సమాచారాన్ని దాచేపల్లి పోలీసులకు తెలిపామని పేర్కొన్నారు. వృద్ధురాలి భర్త బతికే ఉన్నాడని ఆయన పేరు ఏడుకొండలని పోలీసులు తెలిపారు. పోలీసులు బాధితురాలి వద్ద నుంచి వివరాలు సేకరించారు. ఈ క్రమంలో ఇంటికి వెళ్తే తమ కుమారుడు, కోడలు తనను చంపేస్తారని వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఆస్పత్రికి తీసుకెళ్లాలని కన్నీటి పర్యంతమైంది. దీంతో ఆమెకు వైద్య సహాయం అందించిన పోలీసులు వివరాలను ఏపీ పోలీసులకు అందజేశారు.

# చెన్నూరులో... స్పీడ్ తగ్గిన కారు... బలపడుతున్న కాంగ్రెస్

**విభేదాలు పక్కన పెట్టి ఒక్కటవుతున్న కాంగ్రెస్ శ్రేణులు.**

**బాల్క సుమన్ ఒంటెద్దు పోకడలతో పార్టీ వీడుతున్న బిఆర్ఎస్ నాయకులు.**

**కారు , సారు కంటే ఎమ్మెల్యే పైనే ప్రజల్లో వ్యతిరేకత.**

**ముఖ్యమంత్రి బహిరంగ సభల తర్వాత మారనున్న సమీకరణలు.**

( మంచిర్యాల జిల్లా,చెన్నూరు నియోజకవర్గం లో చోటు చేసు కుంటున్నా రాజకీయ పరిణామాలపై ప్రజా పాలన గ్రామస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది, దీంతో ఆసక్తికర విషయాలు వెల్లడి చేశారు స్థనిక ప్రజలు. )





మంచిర్యాల బ్యూరో, నవంబర్ 06, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తంగా మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో గడ్డం వివేక్ చేరికతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం వేడెక్కింది. అధికార పార్టీ ఎమ్మెల్యే బాల్క సుమను ఢీకొట్టే బలమైన నాయకుడు కావాలని చూసిన కాంగ్రెస్ పార్టీ, స్థానిక ప్రజల ఆకాంక్షకు తగ్గట్టుగా వివేక్ ను రంగంలోకి దించింది. చెన్నూరులో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని బలమైన సంకేతాలు రావడంతో స్థానిక ఎమ్మెల్యే సుమన్ వర్గీయులు, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పై ఉన్న అసంతృప్తిని వెళ్లగక్కుతూ ఒకటిలో మూడో వంతు నాయకులు కాంగ్రెస్ లో చేరిపోయారనే ప్రచారం జరుగుతోంది. ఇదీ లా ఉండగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు అన్ని రకాల బలమైన వ్యక్తులు కావడం, గెలుపు కోసం ఎందులోనూ తగ్గేదేలే అంటూ సవాలు విసురుకుంటూ తమతమ వ్యూహాలు ఆచరణలో పెడుతున్నారు. దీంతో చెన్నూరు అసెంబ్లీ ఎన్నిక మరొక హుజురాబాద్ ను తలపించేలా ఉందనే ప్రచారం స్థానిక ప్రజల్లో చర్చ జరుగుతుంది.


**నియంతలా వ్యవహరిస్తున్నాడు.**

చెన్నూరులో కాంగ్రెస్ పార్టీ బలపడడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, టిఆర్ఎస్ పార్టీ నుంచి అధికంగా కాంగ్రెస్ లో చేరడానికి కారణం స్థానిక ఎమ్మెల్యే వ్యవహార శైలి అనే ప్రచారం జరుగుతోంది. ఆయన ఒక నియంత అంటూ ఆ పార్టీ వర్గంలోని కొందరు అసంతృప్తులు బాహాటంగానే చెబుతున్నారు. ఎమ్మెల్యే బాల్క సుమన్ ఎవరిని లెక్క చేయకుండా తాను ఒక్కడిగా వ్యవహరించడం, సర్పంచ్, ఎంపిటిసి లకు కనీసం మర్యాద ఇవ్వకపోగా వారిని ప్రజాప్రతినిధులుగా ఎమ్మెల్యే గుర్తించడం లేదని పలువురు వాపోయారు. గ్రామపంచాయతీ నుంచి మొదలుకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సుమన్ మాటే చెల్లు బాటు అవ్వాలని, వ్యతిరేకించిన ఎంతటి వారినైనా శంకరగిరి మాన్యాలు పట్టించడానికి ఆయన సిద్ధపడతారని ఆరోపిస్తున్నారు. దీంతో పార్టీ మారినట్లు పలువురు పేర్కొన్నారు . వేలకోట్ల రూపాయలతో చెన్నూర్ అభివృద్ధి కృషి చేశాడని, అలాంటి వ్యక్తికి దూరంగా ఎందుకు వెళ్తున్నారని అడిగిన ప్రశ్నకు సమాధానం గా అభివృద్ధి కంటే మాకు ఆత్మగౌరవమే ముఖ్యమని పేర్కొన్నారు.దీంతో ఎమ్మెల్యే సుమన్ పై ఆ పార్టీ లోనే వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఆ మధ్యకాలంలో అనుకూలంగా వార్తలు రాయని విలేకరులను సక్కగా చేస్తా అంటూ ఒక సభ వేదిక లో సుమన్ మాట్లాడడం మీడియా వర్గాల్లో సైతం దుమారం రేపింది. విలేఖరులు నిరసన వ్యక్తం చేసినా నేటి వరకు ఆ పొరపాటును ఒప్పుకోని ఎమ్మెల్యే పై మీడియా వర్గం సైతం గుర్రు గా ఉంది.

**అంతిమ నిర్ణయం ప్రజలది.**

రాజకీయాల్లో నాయకుల తీరును గాని ప్రజల అభిప్రాయాలు గాని నిలకడగా ఉండవు. అనుకోకుండా జరిగే ఏదైనా ఒక సంఘటన ఆ ప్రాంతంలోని రాజకీయ అంచనాలను తలకిందుల మార్చే అవకాశాలు సైతం ఉంటాయి. నేడు తిట్టిన నాయకుడే రేపు అప్తమిత్రులవుతున్నాడు. ఇది రాజకీయాల్లో మాత్రమే జరిగే పరిణామం. ప్రస్తుత పరిస్థితులను పరిశీలించడం తప్ప గెలుపు ఓటములను ఎవరు నిర్ధారణ చేయలేరు. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలు, వారి బలాలు, బలహీనతలను గుర్తించి అధిగమించడానికి అనుసరించే వ్యూహాలు ఓటరు అభిప్రాయం మార్చుకునే అవకాశం ఉంటుంది. ఓటు లెక్కింపు ద్వారా మాత్రమే నిజమైన ప్రజాభిప్రాయం వెలువడుతుందని కాబట్టి తాజా పరిణామాలు మాత్రమే పరిశీలించి పాఠకులకు అందించే ఈ ప్రయత్నం. మరిన్ని తాజా వార్తలతో మళ్లీ కలుద్దాం.....

# హైదరాబాద్‌ను పలకరించిన వాన.. పలు చోట్ల మోస్తరు జల్లులు




హైదరాబాద్: రాష్ట్రంలో గతకొన్ని రోజులుగా చలి తీవ్రత ఎక్కువ ఎక్కువగా కావడంతో ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. ఉన్నట్టుండి ఒక్కసారిగా హైదరాబాద్‌ను వర్షం పలకరించింది.. నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం జల్లులు కురిశాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కూకట్‌పల్లి, హైదర్ నగర్, నిజాంపేట్‌తో పాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ కనిపించినప్పటికీ మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణం చల్లబడింది. పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. ఇక రానున్న ఐదు రోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా మారిందని, దాని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల వైపు గాలులు వీస్తున్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో వచ్చే ఐదు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.
















# తల్లాడలో బీఆర్ఎస్‌కు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రాజీనామా..

## అందరూ మూకుమ్మడిగా కాంగ్రెసులో చేరేందుకు సిద్ధం..



తల్లాడ, నవంబర్ 6 (ప్రజాపాలన న్యూస్):పదిహేను ఏళ్ల పాటు తల్లాడ మండలంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పనిచేశామని, నేటినుండి ఎమ్మెల్యే సండ్ర నిరంకుశత్వం నుండి బయటపడ్డామని తల్లాడ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం తల్లాడలోని జివిఎన్ఆర్ గార్డెన్లో తల్లాడ మండలానికి చెందిన 4గురు సర్పంచులు, ఆరుగురు ఉప సర్పంచులు, ముగ్గురు ఎంపీటీసీలు, పదిమంది మాజీ ఎంపీటీసీలు, ఇద్దరు మాజీ ఎంపీపీలు, ఒక మాజీ జడ్పిటిసి, 16 మంది మాజీ సర్పంచులు, ఆరుగురు మాజీ ఉపసర్పంచ్ లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జక్కంపూడి మాట్లాడుతూ ఇన్నేళ్ల పాటు ఎంతగా అనగదొక్క బడ్డామో.. అంతగా పైకి ఎగరాలని నాయకులకు పిలుపునిచ్చారు. అనేక మందిపై కేసులు పెట్టించి ప్రజాప్రతినిధులకు సైతం గౌరవం లేని విధంగా చిన్న చూపు చూశారని ఆరోపించారు. మండలంలో నలుగురిని వెంట వేసుకొని పెత్తనం చెలాయించడాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని, త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు అని పేరు చెప్పి ఇంకా మోసం చేస్తున్నాడని, ఆ మోసపూరిత మాటలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. రెండు, మూడు రోజుల్లో తల్లాడ మండలం నుండి పెద్ద ఎత్తున భారీ చేరికలు ఉంటాయని, కార్యకర్తలు అందరూ సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి గెలుపు కోసం కృషి చేయాలని వారు కోరారు. తొలుత నాయకులు వే రెడ్డి కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాద్, సర్పంచులు పొట్టేటి సంధ్యారాణి, మారెళ్ళ మమత, ఆదూరి దాసు రావు, కొమ్మినేని ప్రభాకర్, నాయకులు అనుమోలు బుద్ధిసాగర్, పొట్టేటి జనార్దన్ రెడ్డి, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, గణేశుల రవి, దర్గయ్య, వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్లో తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేస్తాను: కొండ్రోన్ పల్లి గిరిబాబు



మేడిపల్లి, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ నియోజకవర్గం టీడీపీ పార్టీ నుండి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలంగాణ రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు,రామంతాపూర్ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ కొండ్రోన్ పల్లి గిరిబాబు మహారాజ్ తెలిపారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పై వస్తున్న విమర్శలు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఇతర పార్టీకి ఓట్లేస్తానని వస్తున్న అవాస్తవాలపై వివరించారు. టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఏ పార్టీకి మద్దతు ఇవ్వరని, గతంలో టిడిపి తరఫున వీరేంద్ర గౌడ్ ఎన్నికల్లో నిలబడితే కాంగ్రెస్ పార్టీ సహకరించలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. గతంలో ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తెలుగుదేశం పార్టీ గురించి, పార్టీలో కొందరు నాయకులు కొన్ని పార్టీలకు కోవర్టుగా పనిచేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ గెలుపు ఖాయం



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తే పఠాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని పఠాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన భారీ ర్యాలీగా తరలివచ్చి రుద్రారం గ్రామ శివారులో ఉన్న గణేష్ గడ్డలోని సిద్దిగణపతి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలకు పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రచార రథాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పఠాన్ చెరు ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే ప్రజల సంక్షేమం, అభివృద్ధి తోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## భూ కబ్జాపై పిడి యాక్ట్ తీసుకొస్తా: మనోహర్‌రెడ్డి



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి ఎన్నికల్లో గెలిచిన అనంతరం భూ కబ్జాపై పిడి యాక్ట్ కేసులు నమోదుచేసి చర్య తీసుకుంటామని కాంగ్రెస్ అభ్యర్థి భుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలంలోని కాసింపూర్, కుప్పం కోట, రెడ్డి గానాపూర్, మల్కగిరి గ్రామంలో ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం ఉపాధి రైతు పథకం పదిహేను వేల రూపాయలు అదేవిధంగా కౌలు రైతుకు 12 వేల రూపాయలు పేద ప్రజలకు మహిళలకు 2500 రూపాయలు ఆరు గ్యారెంటీలను డిసెంబర్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో తమిళనాడు ఎంపీ విష్ణు ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు వారు గ్యారెంటీ వాగ్దానాలు తప్పకుండా అమలు చేస్తామని రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చింది తెలంగాణ కాంగ్రెస్ పాలన చేసేది కాంగ్రెస్ అని ఆయన భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ కంచుకోట అందుకని ఇక్కడి నుండి కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు ఆ పదవులు చేపట్టి అభివృద్ధి పనులు చేశారని పార్టీ అమలుకు వస్తే అవినీతి లేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తామని తెలిపారు. మాజీ జెడ్పిటిసి రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లేదు చూస్తున్నారని రానున్నది, కాంగ్రెస్ పాలన మెజారిటీతో గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాగమయికి టికెట్ రావడం పట్ల తల్లాడలో సంబరాలు..



తల్లాడ, నవంబర్ 7 (ప్రజాపాలన న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మట్ట రాఘమై దయానందుకు టికెట్ రావడం పట్ల మంగళవారం తల్లాడ లో సంబరాలు చేసుకున్నారు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో తల్లాడ పట్టణంలో బాణాసంచ పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి రెబల్ గా పోటీ చేయనున్న సున్నపు వసంతం



చేవెళ్ల నవంబర్ 07(ప్రజాపాలన):చేవెళ్ల అసెంబ్లీ బారీలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానని నియోజక వర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం పేర్కొన్నారు. చేవెళ్ల పట్టణంలోని సున్నపు వసంతం మంగళవారం తన నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ...5 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశానని,చేవెళ్ల లో పార్టీ తరపున ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను నిలదిశనని చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ నిలబెట్టాననీ అన్నారు. చేవెళ్ల లోవసంతం అంటే తెలియని ప్రజలు లేరన్నారు. తను నమ్ము కార్యకర్తల సూచనల మేరకు చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కోసం పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆయన అన్నారు.

## సంక్షేమానికి ఓటేద్దాం..

### బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య ను భారీ మెజార్టీ గెలిపిద్దాం

### ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణ రెడ్డి

చేవెళ్ళ ,నవంబర్ 07 (ప్రజాపాలన): రాష్ట్రంలో 60 సంవత్సరాలు పాలిం చిన ప్రభుత్వాలతో సాకారం కాని ప్రజా సంక్షేమం తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలనలో సహకారం అయినదన్నారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పామెన గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటిటి నిర్వహించారు. ప్రచారంలో వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో 60 ఏండ్లు పాలించిన



ప్రభుత్వాల హయాంలో ప్రజలకు జరగని సంక్షేమం అభివృద్ధి 9 ఏళ్ల కెసిఆర్ పాలనలో జరిగిందన్నారు. బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరామావధిగా పాలన సాగిస్తుందన్నారు. 60 ఏండ్ల పాలనలో త్రాగునీరు లేక ఎడారిగా మారిన గ్రామాలకు మిషన్ భగీరథ నీరు అందించి ప్రజల దాహం తీర్చారన్నారు. నాడు చెర్లు కుంటలు నీరు లేక నెర్రెలు వాసి బీడును తలపించినయని మిషన్ కాకతీయ పూడికతీతతో చెర్లు నిండుకుండలా కళకళలాడుతూ... మత్తడి పారుతున్నాయన్నారు. రైతుల కరెంటు మోటార్ కు మీటర్ పెట్టి పూటకూడా సరిగ్గా కరెంటు ఇవ్వక కోతలు పెడితే... తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా మొలిసిన మొల్కలు ఎండిన మడులు దర్శనమిచ్చే అన్నారు. వ్యవసాయంకు పెట్టుబడి పెట్టిన రైతులు పంట చేతికి రాక కుటుంబాన్ని సాకలేక 60ఏండ్లు ఆత్మహత్యల తెలంగాణను చూసామన్నారు. నేడు రైతంగానికి 24 గంటల కరెంటు అందిస్తున్న నాయకుడు కేసీఆర్ అన్నారు.

**పిలిస్తే పలికే యాదన్నను గెలిపిద్దాం**

పల్లెల సమస్యలు ప్రత్యేకంగా తెలుసుకోవడానికి "శుభోదయం కార్యక్రమం" చేపట్టి నిత్యం ఉదయాన్నే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను తిరుగుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ఓటు వేసి మరోసారి గెలిపించుకోవాలన్నారు. ఆయన సొంత ఊరిలో నివాసం ఉంటూ...నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చుతున్న నేత అన్నారు. 60 ఏళ్లుగా పాలించిన ప్రభుత్వాలకు ఈసీ మూసీ నదుల పరివాహక గ్రామాల బాధలు పట్టించుకోలేరన్నారు. 60 ఏండ్లుగా వాగు అవతల గ్రామానికి వెళ్లాలంటే పది కిలోమీటర్లు ప్రయాణించే దుస్థితి ఆ గ్రామాల ప్రజలదన్నారు. కెసి ఆర్ కు నియోజకవర్గ ప్రజల బాధలు చెప్పి ప్రత్యేక నిధులతో వాగులపై వంతెలు నిర్మించిన నాయకుడు యాదన్న అన్నారు. పుట్టిన బిడ్డ నుంచి పండు వృద్ధులకు సంక్షేమం అందించిన ప్రభుత్వమని వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు నేత కార్మికులకు బోదకాల బాధితులకు ఆసరా పింఛన్లు రైతుబంధు రైతు బీమా.... అనేక పథకాలను ప్రవేశపెట్టిన కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం: పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడిపల్లి, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్టీ నాయకులు,



కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి, వజ్రేస్ యాదవును గెలిపించాలని ప్రజలను రవి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వన్నాల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి మాజార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగరాజు ,బర్రె నాగరాజు ,ఉప్పరి ఉదయ్, అమీర్ ఖాన్, మణిరాజ్,సాయి,విజయ్ గౌడ్, ప్రవీణ్,సందీప్ రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

## టీవి5 జర్నలిస్ట్ అంబయ్య చారి మృతి బాధాకరం

### సంతాపం తెలియజేసిన భీమ్ భరత్ కాంగ్రెస్ శ్రేణులు.



చేవెళ్ల నవంబర్07, (ప్రజాపాలన):జర్నలిస్టు టీవీ5 రిపోర్టర్ అంబయ్య చారి మృతి అత్యంత బాధాకరమని పామన భీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి జన్వాడ గ్రామానికి చెందిన టీవీ5 రిపోర్టర్ అంబయ్య చారి ఆదివారం దురదృష్టవశాత్తు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్, కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి మౌనం పాటించి సంతాపం తెలిపారు. మాట్లాడుతూ ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని హామీ నిచ్చారు.జర్నలిస్టులు సమాజ మేల్కొలుపు కోసం కష్టపడటం,జనరలిస్టులు చేస్తున్న పోరాటాలు మరువలేనివని ఆయన అన్నారు.

## ఇప్పటివరకు ఒక లెక్క..ఇక నుండి ఒక లెక్క

చేవెళ్ళ నవంబర్ 7 (ప్రజాపాలన): అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మొదటి జాబితాలో చేవెళ్ల అభ్యర్థిగాపామెన భీమ్ భరత్ పేరు మొదటి జాబితాలోవెల్లడైంది. అనంతరం బీఫామ్ అందజేసే విషయంలో చేవెళ్ల అభ్యర్థి, భీమ్ భరత్ స్థానంలో మరొకరికి బీఫామ్ ఇస్తారని వచ్చిన వార్తలతో చేవెళ్ల కాంగ్రెస్ క్యాడర్ గందరగోళానికి తెర పడింది. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీమ్ భరత్ బీ ఫామ్ తీసుకున్నా అనంతరం నియోజకవర్గ కేంద్రంలో ప్రజలతో మాట్లాడిన అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బలపర్చినప్పటికీ బి ఫామ్ విషయంలో కొంత ఆలస్యం కావడంతో ప్రజల్లో కొంత గందరగోళం నెలకొందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా తన పైన 30 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. ఈ పోరాటంలో తనపై అక్రమ కేసులు పెట్టారన్నారు. చేవెళ్ళకు సరైన వ్యక్తి భీం భరత్ అని భావించి తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ అవకాశం ఇచ్చిందన్నారు. రాష్టంలో రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చి మరో రాష్ట్రంలో తన పార్టీ ఉనికి కోల్పోయిందన్నారు. పార్టీ స్వలాభాన్ని ఆశించకుండా త్యాగాలు చూసి తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలన్నారు. 23 రోజుల కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడాలని రాష్టంలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. తన పట్ల ఎలాంటి అపోహలు ఉన్నా తీసేసి బారి మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. తన మిత్రులు వసంతం దర్శన్ అందరం కలిసి పార్టీ కోసం పని చేస్తామని వెల్లడించారు.

## ఓటమిచెందినా మీకు అందుబాటులో ఉన్న.. నన్ను ఆశీర్వదించండి:

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓటమిపాలు అయినప్పటికీ సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నానని ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ ప్రజలను కోరారు. మంగళవారం కంది మండలంలోని బేగంపేట, బేగంపేట తాండ, చిద్రుప్ప, ఆరుట్ల, ఎర్దనూర్ తాండ, ఎర్దనూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు విని మోసపోవద్దు..గోసపడొద్దని అన్నారు. గ్రామాల్లో గతంలో సీసీ రోడ్లు కనిపించిన దాఖలాలు లేవని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని, మీ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుణ్ణి గుర్తించి మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి, బుచ్చి రెడ్డి, రాంరెడ్డి బిఆర్ఎస్ కంది మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి..

# మీ ఇంటి వాడిగా అండగా ఉంటా: లింగాల కమల్ రాజు



మధిర రూరల్ చింతకాని నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలో చింతకాని మండలంలో బి ఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ్ పలు గ్రామాలలో బి ఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి మీ ఇంటివాడిగా అండగా ఉంటా మీ మధ్యనే ఉంటూ మీ వాడిగా నాకు అవకాశం ఇవ్వండి కారు గుర్తుకే ఓటు వేయండి బి ఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ఇవ్వండిమళ్లీ తిరిగి రాష్ట్రం లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని ప్రచారంలో దూసుకుని వెళ్తూ పలు గ్రామాల్లో ప్రజల్లో ఓటు అడుగుతూ ఈ సందర్భంగా లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూచింతకాని మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ దళిత బందులిదళిత బందు అందించి మీకు అండగా నిలిచిన కేసీఆర్ కి కారు గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలికెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయి.రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బందు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణచింతకాని మండలం వందనం, కోదుమూరు, రాఘవపురం, లచ్చగూడెం, నేరడ, చింతకాని గ్రామాల్లో రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన లిబీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు లింగాల కమల్ రాజు వెళ్లిన ప్రతి గ్రామంలో హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికిన మహిళలు, గ్రామస్తులు కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని తద్వారా మధిర నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు..

మంగళవారం నాడు ఉదయం చింతకాని మండలంలోని వందనం, కోదుమూరు, రాఘవపురం, లచ్చగూడెం, నేరడ, చింతకాని గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు అందించే గెలుపు తో మీ ఇంటి వాడిగా అందరికీ అండగా నిలబడతానన్నారు. ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచి రాజకీయ లబ్ధి కోసం హైదరాబాదులో ఉండే ఎమ్మెల్యే కావాలో లేదా మీ మధ్యనే ఉంటూ మధిర లో అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కావాలో నిర్ణయించుకో వాలన్నారు. చింతకాని మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. దళిత బంధు పథకం కింద ఆర్థిక భరోసా కల్పించి మీకు అందరికీ అండగా నిలిచిన కేసీఆర్ కారు గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలన్నారు. మళ్లీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ బీఆర్ఎస్ అని అందులో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు.. అభివృద్ధి, సంక్షేమంలో భారతదేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు... కోతలు లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని ఏ సమయంలో రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మోసపు మాటలు చెప్పే కాంగ్రెస్ వాళ్ళ మాటలను నమ్మి ఓటేస్తే మరల కష్టాలను కొనితెచ్చుకున్న వాళ్ళమవుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పట్టణాలతో పాటుగా పరిశుభ్ర వాతావరణం ఉండాలని ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ను అందించి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు.. పకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు సహా సీసీ రోడ్ల నిర్మాణం ఇలా ఎన్నో మౌలిక సదుపాయాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. అయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించేందుకు లింగాల కమల్ రాజు గ్రామానికి చేరుకోగానే పెద్ద ఎత్తున మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి

**ఉప్పల్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి**



మేడిపల్లి, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :గతంలో ఉప్పల్ నుండి బీజేపీ, బీఆర్ఎస్ లకు అవకాశం ఇచ్చారని, ఒక్కసారి కాంగ్రెస్ కు మద్దతివ్వాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎం పరమేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగాఉప్పల్ చిలుకా నగర్ డివిజన్లలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిమందుముల పరమేశ్వర్ రెడ్డి పాదయాత్రగా ప్రచారం నిర్వహించారు. ఉప్పల్ లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం, రాబోయే కాంగ్రెస్ పాలనలో చేసుకోబోయే అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు.తెలంగాణ వచ్చి పదేండ్లు అవుతున్నా చిలుకనగర్, బీరప్పగడ్డలో అభివృద్ధి ఎందుకు ఆగిందో ఆలోచించాలని, కనీసం డ్రైనేజీ, మంచి నీళ్ళ వ్యవస్థలు కూడా సరిగ్గా లేవని, ఇదేనా బంగారు తెలంగాణ అని ఆయన ప్రశ్నించారు. ఒక్కసారి కాంగ్రెస్ హసన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే, ప్రజల్లో ఉండి, ప్రజల కోసమే పనిచేస్తానని, మీ సేవకుడిగా ఉండే తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్, చిలుకా నగర్ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డికి వీర తిలకం దిద్ది విజయోస్తుంటున్న మహిళా ఓటర్లు



మేడిపల్లి, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ నుండి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదలైన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది. తమ అభిమాన నాయకుడే తమ డివిజన్ కు రావడంతో దారి పొడవునా గులాబీ పూలు జల్లుతూ, పుల దండలు వేస్తూ, శాలువాలతో సత్కరిస్తూ, వీర తిలకం దిద్ది విజయోస్తుంటూ, మంగళ హారతులతో మహిళా ఓటర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి అందరినీ ఆత్మీయంగా కలుస్తూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, వాటికి తగిన పరిష్కార హామీలిస్తూ, సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని, మేనిఫెస్టోను, 400లకే ఇస్తానన్న గ్యాస్ ను, 15లక్షల ఇన్సూరెన్స్ ను గురించి స్పష్టంగా వివరిస్తూ, ఓటర్ల సంపూర్ణ మద్దతు కూడగట్టుకుంటూ, జై కేసీఆర్, జై బీఎల్ఆర్ నినాదాల మధ్య వినూత్నంగా ప్రచారం చేస్తూ, జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే అన్నదానం మిన్న




మధిర రూరల్ నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలోఆత్కూరు గ్రామమునందు వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంనందు ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం భక్తుల సహకారంతో అన్నదానం నిర్వహిస్తారు. ఈరోజు అన్నదాన దాతలు నాళ్ళ అంజమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు నాళ్ళ శ్రీనివాసరావు మన తెలంగాణస్టాప్ రిపోర్టర్ వాణి ట్రేడర్స్ వారి ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత నిర్వాహకుడు నాళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చే విధంగా ప్రతి మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆడంబరాలకు మితిమీరి ఖర్చులు చేయకుండా పేదల ఆకలి తీర్చే విధంగా అన్నదానాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారుఈ కార్యక్రమంలో దాతలు భక్తులు తదితరులు పాల్గొన్నారుమీలో ఎవరైనా మంగళవారం నాడు అన్నదానం నిర్వహించాలనుకుంటే ఈ దిగువ నెంబర్లకు సంప్రదించవచ్చు.వెలగపూడి హనుమంతరావు డాల్ కృష్ణ9866737594, 9949208780లి ఈ నెంబర్కు సంప్రదించగలరు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం: కాంగ్రెస్ పార్టీ



మధిరరూరల్ నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిద్దాం ఆరు గ్యారెంటీలను పథకాలను అమలు చేద్దాం ఇంటింట ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీలోఅమ్మ.."హస్తమే" మన నేస్తం. పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ అధికారంలోకిరావాలినియోజవర్గ అభివృద్ధి భట్టి విక్రమార్క తోనే సాధ్యంభట్టి విక్రమార్క గెలిపే మధిర అభివృద్ధికి మలుపు.ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ కి అండగా నిలవండి.మధిర పట్టణంలో 18 వార్డులో ఇంటింటి ప్రచారంలో నందిని విక్రమార్క18 వ వార్డులో అడుగడుగున అమ్మ మల్లు నందినికి స్వాగతం పలికిన మహిళలు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష లాంటివని సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు మంగళవారం మధిర పట్టణంలోని 18వ వార్డులో ఆమె స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు మహిళ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసిన ఆమె అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం జరుగుతుందని అన్నారు మధిర పట్టణాన్ని మధిర నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే బట్టి విక్రమార్క దేనని కాంగ్రెస్ పార్టీ హాయంలోనే సుమారు 1800 కోట్లతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు. మహిళల అభ్యున్నతికి వారి సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భట్టి విక్రమార్క గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో పాల్గొన్న ఆమెకు పెద్ద ఎత్తున వార్డు ప్రజలు సాదర ఆహ్వానం తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహకారం లభిస్తే దేశానికి మరిన్ని పథకాలు తెస్తా : చెస్ బాక్సింగ్ క్రీడాకారిణి ప్రతిభ తక్కడపల్లి...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ఇటలీ లో రిచ్ ఓనే లో జరిగిన అంతర్జాతీయ చెస్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీ లలో బంగారు పతకం సాధించడం పట్ల సంతోషంగా ఉందని,ప్రభుత్వ సహకారం లభిస్తే దేశానికి మరిన్ని పథకాలు తెస్తానని క్రీడాకారిణి ప్రతిభ తక్కడపల్లి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతిభ మాట్లాడుతూ 28 అక్టోబర్ నుండి 2 నవంబర్ వరకు జరిగిన 5 వ ప్రపంచ చెస్ బాక్సింగ్ పోటీలలో బంగారు పథకం సాధించానని, ఈ పోటీలకు భారత్ తరపున 9 మంది పాల్గొనగా, తెలంగాణ నుండి తాను మాత్రమే పాల్గొన్నానని,ఈ టోర్నమెంట్ కోసం సురభి అజిత సహకారం అందించారని, గతంలో తాను కిక్ బాక్సింగ్, తాయ్ బాక్సింగ్, ఎం ఎం ఎ లో ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పథకాలు సాధించానని, ప్రస్తుతం ఎన్ ఐ ఎస్ లో కోర్సు పూర్తి చేసి,ఫస్ట్ ఫిమేల్ బాక్సింగ్ కోచ్ గా ఉన్నానని తెలిపారు.ప్రభుత్వం నుండి సహకారం అందితే త్వరలో జరగనున్న ఓపెన్ ఇంటర్నేషనల్ చెస్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో మరిన్ని పథకాలు తెస్తానని ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలే ప్రజలకు శ్రీరామరక్ష



మధిర నవంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థిని మద్దతు ఇచ్చి హస్తం గుర్తు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మల్లు నందిని ఇంటింట ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీలో పలు వార్డుల్లో తిరుగుతూ ప్రజల్ని కోరుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధిర నియోజవర్గ అభివృద్ధి భట్టి విక్రమార్క తోనే సాధ్యంఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్కు అండగా నిలవండి.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష లాంటివని సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు మంగళవారం మధిర పట్టణంలోని 18వ వార్డులో ఆమె స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు మహిళ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసిన ఆమె అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం జరుగుతుందని అన్నారు మధిర పట్టణాన్ని మధిర నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే బట్టి విక్రమార్క దేనని కాంగ్రెస్ పార్టీ హాయంలోనే సుమారు 1800 కోట్లతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు. మహిళల అభ్యున్నతికి వారి సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భట్టి విక్రమార్క గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో పాల్గొన్న ఆమెకు పెద్ద ఎత్తున వార్డు ప్రజలు సాదర ఆహ్వానం తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మొండితోక నాగరాణి సుధాకర్ పలువు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఈనెల 9న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్



మధిర నవంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల తొమ్మిదో తారీఖున సీఎల్పీ బట్టి విక్రమార్క నామినేషన్ వేస్తారని క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో లిసీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, యువ నేత మల్లు సూర్య విక్రమాదిత్య, మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకటరమణ గుప్త. నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈనెల తొమ్మిదో తారీఖున 11 గంటల 45 నిమిషాలకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ వేనున్నట్లు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క యువత సూర్య విక్రమాదిత్య మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకటరమణ గుప్త తెలిపారు. బట్టి క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 9న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని. ఉదయం తొమ్మిది గంటలకి కార్యకర్తలందరూ క్యాంప్ కార్యాలయానికి రావాలని సూచించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయడం జరుగుతుంది అన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పివిఆర్ కళ్యాణమండపం ఎదురుగా లిఇందిరాగాంధీ సభా ప్రాంగణంలి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభోత్సవం చేసిన ఉప్పల్ అభ్యర్థి ప్రభాకర్



మేడిపల్లి, నవంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ రామంతాపూర్ మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి , ప్రచార రథాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకటరావు, కక్కిరేణి చేతన హరీష్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వింటేజ్ మహేష్ మాస్ స్వాగ్ తో "గుంటూరు కారం" దం మసాలా..



ప్రస్తుతం మన టాలీవుడ్ లో మంచి మోస్ట్ అవైటెడ్ గా ఉన్న ఫస్ట్ సింగిల్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో చేస్తున్న సాలిడ్ చిత్రం "గుంటూరు కారం" ఫస్ట్ సింగిల్ అనే చెప్పాలి. ఎప్పుడు నుంచో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సాంగ్ ని మేకర్స్ ఎట్టకేలకు త్రివిక్రమ్ బర్త్ డే కానుకగా ఈరోజు రిలీజ్ చేయగా ఈ మాస్ ట్యూన్ మాత్రం ఫ్యాన్స్ కి మాస్ మీల్స్ పెట్టింది అని చెప్పొచ్చు.మెయిన్ గా రామ జోగయ్య శాస్త్రి ఇచ్చిన సాహిత్యం మహేష్ క్యారెక్టర్ తన కోసం తాను చెప్పుకునేవి కొన్ని త్రివిక్రమ్ అండ్ మహేష్ కాంబినేషన్ కి పర్ఫెక్ట్ గా సెట్ అయినట్టు అనిపించాయి. అలాగే థమన్ కూడా మంచి ట్యూన్ ని సెట్ చేయగా ఫస్ట్ సింగిల్ గా అయితే మేకర్స్ ఫ్యాన్స్ కి మంచి ట్రీట్ ని ఇచ్చారు అని చెప్పొచ్చు. ఇక ఈ సాంగ్ లో మాత్రం మెయిన్ గా మహేష్ కంప్లీట్ డామినేషన్ తో అదరగొట్టేసాడు అని చెప్పొచ్చు. చాలా కాలం తర్వాత ఓ కంప్లీట్ మాస్ రోల్ తో వింటేజ్ బాబుని మళ్ళీ చూపించాడు అని చెప్పాలి. తనపై కనిపించిన ప్రతీ విజువల్ కూడా మంచి ఎంజాయ్ చేసే విధంగా ఈ సాంగ్ లో కనిపిస్తుంది. అలాగే సినిమాలో కూడా త్రివిక్రమ్ ఓ రేంజ్ లో మహేష్ ని ప్రెజెంట్ చేసినట్టుగా కూడా అనిపిస్తుంది. ఇక ఇదెలా ఉంటుందో తెలియాలి అంటే వచ్చే ఏడాది జనవరి 12 వరకు ఆగాల్సిందే.

## మాస్ మహారాజ్ "ఈగల్" పై ఇంట్రెస్టింగ్ బజ్.!



టాలీవుడ్ మాస్ మహారాజ రవితేజ ఇప్పుడు తనదైన షేడ్స్ తో పలు సాలిడ్ పాత్రలు ఎంచుకుంటూ క్రేజీ చిత్రాలు చేస్తున్న సంగతి చూస్తున్నాము. ప్రతి సినిమాకి కూడా ఏదొక వైవిధ్యతను చూపిస్తూ జస్ట్ ఈ కొన్ని నెలల్లోనే ఎన్నో చిత్రాలు తాను అందించారు. మరి రీసెంట్ గా "టైగర్ నాగేశ్వరరావు" గా వచ్చిన మాస్ మహారాజ్ ఈ నెక్స్ట్ చిత్రంగా అయితే "ఈగల్" తో రాబోతున్నారు.అయితే ఈ సినిమా నుంచి నిన్న టీజర్ చూసాక మాత్రం అందరిలో ఒక్కసారిగా భారీ అంచనాలు స్టార్ట్ అయ్యాయి. చాలా వరకు ఎవరూ కూడా ఈ టీజర్ ఈ లెవెల్లో ఉంటుంది అని అనుకోలేదు. అందుకే ఈగల్ పై కూడా ఇప్పుడు సాలిడ్ హైప్ స్టార్ట్ కాగా ఈ సినిమా రిలీజ్ పట్ల ఇప్పుడు ఇంట్రెస్టింగ్ బజ్ అయితే వినిపిస్తుంది.సినిమా ఎలాగో అనుకున్న ప్లాన్ ప్రకారం కంప్లీట్ అవుతుంది. దీనితో సినిమా మరికాస్త ముందుకు వచ్చినా ఆశ్చర్యం లేదని రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే కొన్ని పరిస్థితులు కానీ మేకర్స్ కి అనుకూలంగా మారితే అనుకున్న దానికంటే చాలా ముందే ఈగల్ థియేటర్స్ లో దిగిపోవచ్చని తెలుస్తుంది. లేదా సంక్రాంతి బరిలోనే రిలీజ్ అవుతుందట.

## వార్నీ.. ఈ పొలిమేర చాలా దూరం వెళ్లేలా ఉందే!



గత వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'పొలిమేర 2' సినిమా భారీ విజయం దిశగా దూసుకుపోతోంది. వారం రోజులు కూడా పూర్తి అవ్వకుండానే చాలా ఏరియాల్లో సినిమాకు బ్రేక్ ఈవెన్ కలెక్షన్స్ నమోదు అయినట్లు బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. పెట్టిన పెట్టుబడికి మూడు రెట్లు కేవలం థియేటర్ల ద్వారా వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక పొలిమేర 2 సినిమా యొక్క ఓటీటీ రైట్స్ మరియు శాటిలైట్ రైట్స్ ద్వారా భారీ మొత్తంలో నిర్మాత దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ లెక్కలు చూస్తూ ఉంటే పొలిమేర 2 చాలా దూరం వెళ్లేలా ఉంది అనిపిస్తుంది. అంతే కాకుండా పొలిమేర 2 కి సూపర్ హిట్ రేంజ్ లో కలెక్షన్స్ నమోదు అవుతున్న నేపథ్యంలో పొలిమేర 3 కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి పొలిమేర భారీ వసూళు రాబడుతూ, ముందు ముందు మరిన్ని పార్ట్ లు రాబోతున్న నేపథ్యంలో చాలా దూరం ఈ జర్నీ సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి అంటూ సినీ వర్గాల వారు మరియు మీడియా వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. పొలిమేర మొదటి భాగం ను ఓటీటీ ద్వారా నేరుగా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. ఇప్పుడు ఆ పార్ట్ ని కూడా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో తెగ చూస్తున్నారు. నవంబర్ 3న కీడా కోలా సినిమాతో పాటు వచ్చిన పొలిమేర 2 సినిమా కి మంచి వసూళ్లు వస్తున్నాయి. టాక్ పరంగా కీడా కోలా కి మంచి రివ్యూలు వచ్చాయి. కానీ వసూళ్లు మాత్రం పొలిమేర 2 కి రావడం అందరికీ ఆశ్చర్యం ని కలిగిస్తున్నాయి. మొత్తానికి పొలిమేర 2 సినిమా ను చిన్న సినిమాల్లో పెద్ద సినిమాగా మీడియా వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. లాంగ్ రన్ లో పొలిమేర 2 సినిమా రూ.10 కోట్ల వసూళ్లు సాధించే అవకాశాలు ఉన్నాయి.

## సంక్రాంతి బాక్సాఫీస్.. ఎవరి బలం ఎంత?




2024 సంక్రాంతి బాక్స్ ఆఫీస్ వద్ద చాలా ఆసక్తికరమైన పోటీ కనిపించబోతోంది. ప్రతి సంక్రాంతికి కూడా టాలీవుడ్ లో రెండు పెద్ద సినిమాలు ఒక మీడియం సినిమా లేదంటే మరొక చిన్న సినిమా పోటీ పడడం చాలా కామన్ గా కనిపిస్తుంది. కానీ ఈసారి సారి కంటెంట్ పరంగా చూసుకుంటే అన్ని సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బలమైన ప్రభావం చూపించే అవకాశం అయితే ఉంది. అసలు ఈ సంక్రాంతికి వచ్చే సినిమాలలో ఏ సినిమా ఏ తరహాలో ఆకట్టుకుంటుంది అసలు ఎవరి బలం ఎంత అనే వివరాల్లోకి వెళితే.. ముందుగా పెద్ద సినిమా అయినటువంటి గుంటూరు కారంపైనే చాలా మంది ఫోకస్ ఉంది. దీని ఆయుధం మాస్. త్రివిక్రమ్ మహేష్ బాబు కాంబినేషన్లో చాలా కాలం తర్వాత వస్తున్న ఈ సినిమాలో మాస్ కమర్షియల్ ఫార్మాట్లలో కాస్త పొలిటికల్ టచ్ కూడా ఉండనుంది. త్రివిక్రమ్ స్టైల్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది కాబట్టి మ్యూజిక్ తో ఏదో విధంగా ఉంది కావలసిన బజ్ క్రియేట్ చేయగలరు. కాబట్టి మాస్ రూట్ లో క్లిక్కయితే ఈ సినిమా నెంబర్ వన్ మూవీ గా చెప్పుకోవచ్చు. ఇక దిల్ రాజు గీతాగోవిందం కాంబినేషన్ రిపీట్ చేస్తూ సంక్రాంతికి బారిగా లాభాలు అందుకోవాలని వస్తున్నారు. సంక్రాంతికి ఫ్యామిలీ ఆడియన్స్ ఎక్కువగా కలిసి సినిమాలకు వెళ్లి వాతావరణ కనిపిస్తూ ఉంటుంది. కాబట్టి సినిమా టైటిల్ ఫ్యామిలీ ఫ్యామిలీ స్టార్ అంటూ దర్శకుడు పరశురాం పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాడు. విజయ్ దేవరకొండ మరొకవైపు మాస్ ను కూడా తనవైపు తిప్పుకోగలడు. ఏదేమైనా కూడా ఈ సినిమా పక్కా ఫ్యామిలీ సినిమాగా రాబోతుంది. ఇక మరొకవైపు యాక్షన్ నమ్ముకుని వెంకటేష్ సైంధవ్ తో వస్తుండగా రవితేజ ఈగల్ సినిమాతో పరాబోతున్నాడు. ఇప్పటికే రెండు సినిమాలకు సంబంధించిన టీజర్స్ ను బట్టి కంప్లీట్ యాక్షన్ ను హైలెట్ చేయబోతున్నట్లు హింట్ ఇచ్చారు. మరి యాక్షన్ బలం ఈ సినిమాలకు ఎంతవరకు కలిసి వస్తుందో చూడాలి. నాగార్జున నా సామి రంగని ప్రత్యేకంగా డిజైన్ చేస్తున్నారు. సంక్రాంతికి సోగ్గాడే చిన్నినాయన బంగార్రాజు సినిమాలతో సంక్రాంతికి బిగ్గెస్ట్ సక్సెస్ లు చుడిన నాగార్జున ఈసారి కూడా అదే ఫార్ములా తో రాబోతున్నాడు. ఒకవైపు మాస్ ఆడియన్స్ మరొకవైపు ఫ్యామిలీ ఆడియెన్స్ ను తన వైపుకు తిప్పుకోవాలని నాగ్ చూస్తున్నాడు. ఇక ఈ సినిమాలలో అన్నిటి కంటే కాస్త డిఫరెంట్ గా హనుమాన్ సినిమా రాబోతోంది. ఫాంటసీ మూవీ గా రానున్న ఈ సినిమాలో హనుమంతుడి సెంటిమెంట్ బాగానే వాడబోతున్నాడు దర్శకుడు ప్రశాంత్ వర్మ. హిందుత్వ ట్యాగ్ ఏ మాత్రం క్లిక్ అయినా కూడా సినిమా కూడా మంచి కలెక్షన్స్ వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి సంక్రాంతి ఫెస్టివల్ లో ఎవరి బలం ఏ స్థాయిలో క్లిక్ అవుతుందో.

## గేమ్ ఛేంజర్.. నెగెటివ్ వైబ్ లో బిగ్ ప్లాన్?




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ గేమ్ ఛేంజర్ సినిమాను ఏ క్షణంలో మొదలుపెట్టాడో కానీ ఈ సినిమా హైపో క్రియేట్ చేయడం కంటే కూడా అంచనాలను అంతకంతకూ తగ్గిస్తూనే ఉంది. సరైన అప్డేట్స్ ఇవ్వకపోవడం మేజర్ మైనస్ పాయింట్ అయితే దర్శకులు శంకర్ వలన చాలా రకాల నెగిటివ్ వైబ్రేషన్స్ అయితే వస్తున్నాయి. గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ ఎంతవరకు ఫినిష్ అయ్యింది అనే విషయంలో ఇప్పటివరకు సరైన క్లారిటీ లేదు. అసలు సినిమాను స్టార్ట్ చేసినప్పుడు ఈపాటికి విడుదల చేయాలని కొన్ని టార్గెట్స్ ఫిక్స్ చేసుకున్నారు. కానీ టార్గెట్స్ ఎన్ని క్రియేట్ చేస్తున్న కూడా సినిమా షూటింగ్ మాత్రం ఫినిష్ కావడం లేదు. ఇక కనీసం థమన్ ద్వారా సాంగ్స్ తో ప్రమోషన్స్ అయినా పెంచాల్సిన బాధ్యత ఉంది. కానీ ఆ మ్యూజిక్ డైరెక్టర్ ఇటీవల కాలంలో రొటీన్ ట్యూన్స్ తో ఉన్న బజ్ తగ్గిస్తున్నాడు అనేలా కామెంట్స్ కూడా వస్తున్నాయి. గేమ్ ఛేంజర్ నుంచి ఇటీవల విడుదలైన జరగండి సాంగ్ అంతగా బజ్ క్రియేట్ చేయలేదు. అంతే కాకుండా చాలా రకాల ట్రోల్స్ కూడా వచ్చాయి. అసలు ఏమాత్రం ఫర్ఫెక్ట్ గా అనిపించని లిరిక్స్ తోనే డిసప్పాయింట్ చేస్తున్నారు అనే విధంగా కూడా కామెంట్స్ వస్తున్నాయి. అయినప్పటికీ చిత్ర యూనిట్ అదే పాటను విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారు. తప్పకుండా మెల్లమెల్లగా సాంగ్ నచ్చుతుంది అని కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. అంతే కాకుండా ఆ పాటను పాన్ ఇండియా లెవెల్లో గ్రాండ్గా విడుదల చేయాలని కూడా అనుకుంటున్నారు. అందుకోసం దర్శకుడు శంకర్ ఎప్పటిలానే గట్టిగా ఖర్చు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. శంకర్ గతంలో కూడా తన సినిమాల పాటలను కూడా గ్రాండ్ గానే విడుదల చేయించారు. ఇప్పుడు జరగండి పాటను కూడా తెలుగు హిందీ తమిళంలో అందరికీ చేరువయ్యేలా చేయాలని ఒక ఈవెంట్ ద్వారా రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇక దిల్ రాజు కూడా శంకరం ఆలోచన తగ్గట్టుగానే ముందుకు వెళుతున్నారు. ఇప్పటికే సినిమా బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువగా పెరిగిపోయింది. ఇక ప్రస్తుతం అనుకున్న ప్లాన్ ప్రకారం సినిమా షూటింగ్ వీలైనంత తొందరగా పూర్తి చేస్తే బెటర్ అని అభిప్రాయాలు వస్తున్నాయి.

## ఒటీటీ కొత్త రూల్ తో ఆ సినిమాలపై ఎఫెక్ట్




సంక్రాంతి రేసులో వచ్చే ఏడాది ఏకంగా ఆరు సినిమాలు రెడీగా ఉన్నాయి. ఈ సినిమాలన్నీ కూడా వేటికవే ప్రత్యేకం. అలాగే ఎవరూ కూడా రిలీజ్ విషయంలో వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. కచ్చితంగా అనుకున్న డేట్ కి రిలీజ్ చేయడం ఖాయం అని నిర్మాతల నుంచి వినిపిస్తోన్న మాట. నిర్మాతలు ఎందుకు ఇంత కచ్చితంగా ఉన్నారనేది ఎవరికి అర్థం కాని విషయం. ఇదిలా ఉంటే ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ సంస్థలు నిర్మాతలకి కొత్త రూల్ తో షాక్ ఇచ్చాయి. సంక్రాంతి సమయంలో వచ్చే సినిమాలు హిట్ అయితే నాలుగు వారల తర్వాత రిలీజ్ చేయడానికి, ఒక వేళ ఫ్లాప్ అయితే మాత్రం రెండు వారాలు పూర్తయిన వెంటనే ఓటీటీలో రిలీజ్ చేయడానికి ఒప్పుకుంటేనే డిజిటల్ రైట్స్ తీసుకుంటాం అని కండిషన్స్ పెట్టాయంట. ఇక తప్పనిసరి పరిస్థితిలో నిర్మాతలు కూడా ఈ కండిషన్ కి ఒకే చెప్పి సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో సినిమా థియేటర్స్ లో రిలీజ్ అయిన 8 వరాల తర్వాత మాత్రమే ఓటీటీలో రిలీజ్ చేయాలని నిర్మాతలు డిమాండ్ ని తెరపైకి తీసుకొచ్చారు. అయితే ఇప్పుడు ఒటీటీ సంస్థలు పెట్టిన 2 నుంచి 4 వరాల గ్యాప్ కి ఓకే చెప్పేశారు. దీనికి కారణం కూడా ఉంది. ముందే డిజిటల్ ఒప్పందాలు జరిగిన కూడా సినిమా ఫ్లాప్ అయితే అనుకున్న ధర కంటే 30 నుంచి 40 శాతం కట్ చేసి నిర్మాతలకి ఇస్తున్నారంట. ఈ కారణంగానే నిర్మాతలు కూడా సేఫ్ జోన్ లో ఆలోచించి సంక్రాంతి సినిమాల వరకు ఒటీటీ కంపెనీలు పెట్టిన నిబంధనలకి ఒప్పుకున్నారని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. %శూశ్రీంశీ =ఘుఎ% - వార్నీ.. ఈ పొలిమేర చాలా దూరం వెళ్లేలా ఉందే! ఒక వేళ ఈ నిబంధన అన్ని సినిమాలకి అమలు చేస్తే మాత్రం కచ్చితంగా థియేటర్స్ లో జరిగే సినిమా బిజినెస్ మీద ప్రభావం పడుతుంది. ఇప్పటికే ఒటీటీల కారణంగా థియేటర్స్ ఆక్యుపెన్సీ తగ్గిపోయింది. బ్లాక్ బస్టర్ టాక్ వస్తేనే థియేటర్స్ కి ప్రేక్షకులు వెళ్లి సినిమా చూస్తున్నారు. ఎవరేజ్ టాక్ వచ్చిన కూడా ఆ సినిమా బ్రేక్ ఈవెన్ అందుకోవడంలో ఫెయిల్ అవుతోంది. మరి ఈ కొత్త నిబంధన ఫ్యూచర్ లో ఎలాంటి ప్రభావం చూపిస్తుంది అనేది చూడాలి.

## "భగవంత్ కేసరి" బాక్సాఫీస్ కా సెలెబ్రేషన్స్ కి వేదిక ఫిక్స్.!




నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ నటి శ్రీలీల ఒక ముఖ్య పాత్రలో దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కించిన హిట్ చిత్రం "భగవంత్ కేసరి". మరి బాలయ్య కెరీర్ లో హ్యాట్రిక్ ఘన విజయంగా ఈ చిత్రం నిలవగా మేకర్స్ ఇప్పటికీ సక్సెస్ టూర్ లు కూడా స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. మరి లేటెస్ట్ గా అయితే మేకర్స్ ఓ గ్రాండ్ సక్సెస్ సెలెబ్రేషన్ ఈవెంట్ ని అయితే ప్లాన్ చేశారు. మరి ఈ నవంబర్ 9న హైదరాబాద్ జె ఆర్ సి కన్వెన్షన్ లో అయితే ఈ సినిమా బాక్సాఫీస్ కా షేర్ సెలెబ్రేషన్ ని చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో భగవంత్ కేసరి యూనిట్ ఈ సినిమా సక్సెస్ ని మాత్రం ఓ రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989